RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి80 పేజీలు 04 బుధవారం3 సెప్టెంబర్2025




## బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెండ్

మన సాక్షి గొంతుక డెస్క్ ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పార్టీ అధికారికంగా బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి టీ రవీందర్ రావు, పార్టీ క్రమశిక్షణ వ్యవహారాల బాధ్యులు సోమ భరత్ ప్రకటన విడుదల చేశారు.

# హైడ్రా టోల్ ఫ్రీ నెంబర్ ఇదే..

మన సాక్షి గొంతుక డెస్క్ హైడ్రాకు సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులోకి వచ్చింది. ఫిర్యాదులు స్వీకరించడానికి టోల్ ఫ్రీనెంబర్1070తీసుకొచ్చింది.ప్రజలు 1070 నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదులు చేయవచ్చని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు.చెరువులు, నాలాలు, పార్కులు, ప్రభుత్వ భూములు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు కబ్జాకు గురైతే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ కాల్ చేసి కంప్లైంట్ ఇవ్వొచ్చన్నారు. అంతేకాదు ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు.. అంటే.. చెట్లు పడిపోయినా, వరద ముంచెత్తినా, అగ్ని ప్రమాదాలు జరిగినా ఇలా ప్రమాదకరమైన పరిస్థితులున్నప్పుడు హైడ్రా సేవల కోసం ఈ టోల్ ఫ్రీ నెంబర్ 1070కి కాల్ చేయొచ్చన్నారు.




## ఈ తరానికి ఒకే వైఎస్ఆర్.. ఒకే కేవీఆర్

మన సాక్షి గొంతుక డెస్క్ ఈ తరానికి ఒకే వైఎస్ఆర్, ఒకే కేవీఆర్ ఉంటారని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. జీవితాంతం ఒక మిత్రుడికి తోడుగా ఉండి.. అన్నీ చేసి పెట్టడం గొప్ప విషయమని ప్రశంసించారు. నేను మీకు కేవీపీ రామచంద్రరావును అవుతానని కొందరు నాతో అంటుంటారు. కానీ ఈ తరానికి ఒకే వైఎస్ఆర్, ఒకే కేవీపీ ఉంటారని వాళ్లతో నేను చెప్తుంటానన్నారు సీఎం రేవంత్. కేవీపీ కావడం అంత తేలికైన విషయం కాదని.. ఎవరూ అలా ట్రై చేయొద్దని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ రోజుల్లో మనం కొంచెం పక్కకు జరిగితే మన సీట్లో కూర్చోవడానికి ప్రయత్నించేవాళ్లు ఎక్కువ ఉన్నారని ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.





## ఉద్యోగులకు హెల్త్ కార్డులు..

మన సాక్షి గొంతుక డెస్క్ ఉద్యోగులకు హెల్త్ కార్డులు అంశంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోకస్ పెట్టారు. ఉద్యోగుల హెల్త్ కార్డులు మంజూరు చేస్తామన్నారు.దీనికి సంబంధించి త్వరలో విధివిధానాలు ఖరారు చేస్తామని భట్టి విక్రమార్క తెలిపారునర్సింగ్ డైరెక్టరేట్ ని కూడా త్వరలో ఏరాటు చేస్తామన్నారు. విజిలెన్స్, ఏసీబీ కేసులు ఎదుర్కొంటున్న ఉద్యోగులు, 2 సంవత్సరాలకు పైగా సస్పెన్షన్ లో ఉన్న వారికి క్రమంగా పోస్టింగ్స్ ఇస్తామని భట్టి విక్రమార్క తెలిపారు.



## ఏపీలో ముగ్గురికీ కేబినెట్ హోదా

మన సాక్షి గొంతుక డెస్క్ కేబినెట్ హోదా పొందిన వారిలో ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ , ఏపీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కేఎస్ జవహర్ ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్ ఉన్నారు. అయితే, ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చినట్లుగా అధికారులు పేర్కొన్నారు

# ప్రాణహిత కట్టి తీరుతాం

మన సాక్షి గొంతుక డెస్క్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డిహయాంలో చేపట్టిన ప్రాణహిత–చేవెళ్ల, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించి తీరుతామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రూ.11వేల కోట్లకు పైగా ఖర్చుతో చేపట్టిన ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా తుమ్మిడిహట్టి బ్యారేజీని పూర్తి చేసి రంగారెడ్డి జిల్లా చేవెళ్ల, తాండూరు, వికారాబాద్, కొడంగల్‌కు గోదావరి నీటిని అందిస్తామని ఆయన పేర్కొన్నారు. అలాగే.. సుమారు 3.6 లక్షల ఎకరాలకు సాగునీరు, ఫ్లోరైడ్ పీడిత నల్లగొండ జిల్లాలో ప్రజలకు తాగునీటిని అందించేందుకు ప్రతిపాదించిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులను పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు



## సీబీఐకి అప్పగించడం స్వాగతిస్తున్నాం

మన సాక్షి గొంతుక డెస్క్ రేవంత్ సర్కార్ కాళేశ్వరం అవినీతి అంశం సీబీఐకి అప్పగించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. రెండేళ్లు ఎందుకు కాలయాపన చేశారో రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## హైదరాబాద్‌లో యాపిల్ విస్తరణ

మన సాక్షి గొంతుక డెస్క్ ఐఫోన్ తయారీ దిగ్గజం యాపిల్ హైదరాబాద్‌లో కార్యకలాపాలను మరింత విస్తరిస్తోంది.ఇందుకోసం నానక్‌రామ్ గూడ, ఐటీ కారిడార్‌లోని వేవ్‌రాక్ టవర్ 2.1 లో 64,125 చదరపు అడుగుల కార్యాలయ స్థలాన్ని (ఆఫీస్ స్పేస్)ను ఐదేళ్ల కాలానికి లీజుకు తీసుకుందని రియల్టీ రంగానికి చెందిన డేటా, అనలిటిక్స్ కంపెనీ ప్రాప్‌స్టాక్ వెల్లడించింది. టీఎసఐ బిజినెస్ పార్క్స్ (హైదరాబాద్) ప్రైవేట్ లిమిటెడ్ నుంచి లీజుకు తీసుకున్న ఈ స్థలం కోసం యాపిల్ ఇండియా నెలకు రూ.80.15 లక్షల అద్దె చెల్లించనున్నట్లు ప్రాప్‌స్టాక్ తెలిపింది.

మన సాక్షి
గొంతుక

బుధవారం3
సెప్టెంబర్2025

# పాలకుల దోపిడీ విధానాలే.

## -రైతుకూలీ సంఘం (ఆర్ సి ఎస్), అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య( ఏ ఐ ఎఫ్ టి యు)



మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని// పెద్దపల్లి జిల్లా. గోదావరిఖని.రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలవల్ల లక్షల ఎకరాల్లో పంట, నగరాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల నివాసాలు పూర్తిగా జలమయంమైనాయి. రోడ్లు, విద్యుత్ సౌకర్యాలుశిథిలమై సంబంధాలు తెగిపోయాయి. ప్రకృతి విపత్తు అంటు ప్రభుత్వం తన అసమర్ధతను దాసుకోవడం సిగ్గుచేటు.ప్రభుత్వం చెప్పే మాటలన్నీ పచ్చి బూటకం అని రైతుకూలీ సంఘం (ఆర్ సి ఎస్), అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఏఐ ఎఫ్ టి యు )తెలంగాణ రాష్ట్ర కమిటిలు స్పష్టం చేస్తున్నాయి. చెరువులు, నాలాలు,కుంటలు కబ్జా చేయడం వల్ల నగరాల్లో ప్రజలునరకంఅనుభవిస్తున్నారు. అడవులను అన్యాక్రాంతం చేస్తు అంబానీ అదాని ఇతర కార్పొరేట్ సంస్థలకు దారదత్తం చేయడం వల్ల నాసిరకం నిర్మాణాలతో చెక్ డ్యాంలు, అనకట్టలు నిర్మించడం వల్ల లక్షల కోట్ల రూపాయల ప్రజలధనం నీటి పాలైపోయింది అనడంలో సందేహం లేదు. గ్రామీణ ప్రాంతలల్లో రైతంగంయూరియా కొరత తో పంటలు కాపాడుకొనుటకు నానాయాతనాలు పడుతుంటే వరదలు పంటలను పూర్తిగా మింగేసాయి. వరి పొలాల్లో పంట చెల్లళ్ళో ఇసుకమెటలు వేసి రైతును కుదెలును చేసాయి.కార్పొరేట్ సంస్థల లాభలకోసం వారు వేసే ఎంగిలి మెతుకులకోసం ప్రభుత్వాలు ప్రజాద్రోహం చేస్తున్నాయి. వరద పై సమీక్షా జరుపుతాం ప్రజలకు నష్టపరిహారం ఇస్తాం అనిచెప్పే ప్రభుత్వ వాగ్దానాలాన్ని మరొకసారి ప్రజలను వంచించాడానికే అనేది నిజం.ప్రజలకు నష్ట పరిహారం చెల్లింపుల పేర భారీ మొత్తంలోస్కాం చేయడానికి అధికార యంత్రాంగం కుయుక్తులు పన్నుతుంది.వరదల్లో నష్టపోయిన పజలకు ఇల్లు, తాగునీరు, రోడ్లు సౌకర్యలను యుద్ధప్రతిపాధికానా అందించాలని రైతుకూలీ సంఘం (ఆర్ సి ఎస్),అఖిల భారత కార్మిక సంంఘాల సమాఖ్య (ఏఐఎఫ్ యు)తెలంగాణ రాష్ట్ర కమిటిలు డిమాండ్ చేశాయి..గ్రామీణ ప్రాంతాల్లో ఆహార, వాణిజ్య పంటల నష్టాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి వరి ఎకరకు 50 వేలు వాణిజ్య పంటలైన మిర్చి, పత్తి, పెసర, కంది, పల్లి, ఇతర పంటలకు ఎకరాకు లక్ష రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాయని తెలిజేశారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వల సమన్వయం లోపం, అతి నిర్లక్షం వల్లే తెలంగాణలో రైతంగం యూరియా కొరత ఎదుర్కొంటుంది. ఖరీఫ్ లో రాష్ట్రనికి 9.80లక్షల మెట్రిక్ టన్నుల యూరియా తేదీ 31-8-2025వరకు సరఫరా చేయాలి. కాని కేవలం 5.42లక్షల మెట్రిక్ టన్నుల యూరియామాత్రమే సరఫరా కావడం అందులో అధికభాగం ప్రైవేట్ సంస్థలకు వెళ్లడం వల్ల పంట రక్షణకోసం అన్నదాత అధికారులకాళ్ళు మొక్కే దుస్థితి రాష్ట్రంలో నెలకొనడం విచారించవలసిన విషయం.( ఆర్ ఎఫ్ సి ఎల్) సాంకేతిక లోపాన్ని సాకుచూపుతూ యూరియా సరఫరా పై కళ్ళబోల్లి మాటలు చెప్పుతున్నారు.తక్షణమే యూరియాను సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని, ప్రైవేట్ సంస్థల్లో జరుతున్న అక్రమ విక్రయాలను, కల్తీ వితనాలను అరికట్టి తగుచర్యలు తీసుకోవాలని రైతుకూలీ సంఘం (ఆర్ సి ఎస్),రాష్ట్ర అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం మరియు అఖిల భారత కార్మికసంఘాలసమాఖ్య(ఏఐ ఎఫ్ టి యు) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి. రత్నకుమార్, ఉపాధ్యక్షుడు ఎం. రాయమల్లు, రాష్ట్రప్రధాన కార్యదర్శి జి.అంజయ్య, మేకల పోచమల్లు, జి రాములు డిమాండ్ చేశారు. వరద నష్టలపై, యూరియా సరఫరా లోపలపై ప్రభుత్వం స్పందించని యెడల రాష్ట్రస్థాయిలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరిం చారు.



## ఫోటోగ్రాఫర్ యూనియన్ ఉమ్మడి మండలం అధ్యక్షుడు గుండెబోయిన నాగరాజు ప్రత్యేక పూజ

మనస్సాక్షి ప్రతినిధి ఏడుకొండలు తిరుమలగిరి సాగర్ మండలంలో తన వీధి లో గణపతి నవరాత్రుల ఉత్సవాలాలలో భాగంగా గుండెబోయిన నాగరాజు తన కుటింబికుల తో కలసి ఆ వీధి లో ఉన్నటువంటి వినాయకుని నవరాత్రుల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించాడు ఇట్టి పూజల తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేకమైన అర్చనలు చేయించుకున్నాడు ఇట్టి కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొనడం జరిగింది పాల్గొన్న భక్తులందరికీ అన్నదానం కూడా చేయడం జరిగింది.

## డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డిబిఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళు లర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబిఆనాటి చంద్రబాబు నాయుడు పాలనలో ఎన్నో ఇబ్బందులు పడుతున్న రైతులను బడుగు బలహీన వర్గాలను చూసి చలించి వారి మేలు కోసం పాదయాత్ర చేసి స్వయంగా వారి బాధలు చూసి వారి విన్నపాలు విని 2004లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారుబిప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే పాదయాత్రలో చేసిన ప్రతి హామీ అమలు చేయాలనే దృఢ సంకల్పంతో మొదటి సంతకం దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ ఏకకాలంలో చేసిన ఘనత డాక్టర్ వైయస్సార్ దిబిలిపాద యాత్రలో వైద్యం కోసం ఇబ్బంది పడుతున్న వారిని చూసి వారికోసం ప్రత్యేకంగా ప్రభుత్వం సహాయం చేయాలని ఉచిత వైద్యం అందించాలని నిర్ణయించి రాజీవ్ ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టిన ఘనుడు వైయస్సార్ అని కొనియాడారుమహిళలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చి వారి సొంత కాళ్లపై నిలబడేలా చేశారు, ఈరోజు భౌతికంగా మన మధ్య లేకున్నా ఇలా ప్రతి ఒక్క పథకంలో ఆయన సజీవంగా ఇప్పటికీ ప్రతి తెలుగు వాడి గుండెల్లో ఉన్నారు అన్నారుబిఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ మండల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు యూత్ కాంగ్రెస్ విద్యార్థి విభాగం మహిళా కాంగ్రెస్ నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



## టి.టి.డి గోసంరక్షణ కమిటీ సభ్యుడు కోటి శ్రీధర్ కి సన్మానం లక్ష్మీ నివాస్

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 02:) తిరుమల తిరుపతి దేవస్థానం (టి.టి.డి) గో సంరక్షణ సెల్ ఎక్సుర్ట్ కమిటీ సభ్యునిగా నియమితులైన కోటి శ్రీధర్ ని (టి.ఎస్.ఎస్.ఓ) రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ ఘనంగా సన్మానించారు.గోవు సంరక్షణకు నిబద్ధతతో పనిచేస్తూ, గోమాత సేవలో తనదైన ముద్రవేసిన కోటి శ్రీధర్ , ఈ అరుదైన బాధ్యతకు ఎంపిక కావడం గర్వకారణమని లక్ష్మీ నివాస్ ప్రశంసించారు. నూతన పదవికి శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు గోభక్తులు, సంస్థ ప్రతినిధులు, సమాజ సేవకులు పాల్గొన్నారు. గోమాత సేవలో అలుపెరగని కృషి చేసే ప్రతి వ్యక్తికీ ఇదొక ప్రేరణగా నిలుస్తుందని కార్యక్రమంలో పేర్కొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు కొండాపూర్ లో అకాల వర్షానికి నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ విస్తరణ అధికారి బండ అఖిల మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గంత రాజు. ఏం సి డైరెక్టర్ క్యారం రాజు. మాజీ వైస్ చైర్మన్ బాండుగుల దేవి రెడ్డి. సీనియర్ నాయకుడు వంగమోహన్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు.....



## వైయస్సార్ అడుగుజాడలలో నడుద్దాం.. ఆవుల యాదయ్య

( మనసాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 02:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల యాదయ్య మాట్లాడుతూ... జనహృదయనేత, సంక్షేమ ప్రదాత, పేదలకు భరోసా ఆరోగ్యశ్రీ ప్రదాత పేదల పెన్నిధి ప్రజా పాలనకు నిలువెత్తు ఆదర్శం ఆరోగ్యశ్రీ గృహ నిర్మాణం ఫీజు రియంబర్స్మెంట్ రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలు రూపకల్ప నా చేసిన ఘనత పేదల జీవితాల్లో వెలుగు నింపిన మహా నేత మార్గం ఎప్పటికీ స్ఫూర్తిదాయకం అంటూ వైయస్సార్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని.. మహేశ్వరం మండల్ అధ్యక్షులు ఆవుల యాదయ్య అన్నారు ఆంధ్రప్రదేశ్ దివంగత వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం మాట్లాడుతూ దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలను కొనియాడారు వైయస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో నడుచుకోవాలని రాజశేఖరరెడ్డి లాంటి మహాతమైన వ్యక్తి మరొకరు పుట్టారని ప్రస్తుతం ఆయన అడుగుజాడల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్తున్నారని ఆయన ఆశయాలు అడుగుజాడల్లో అందరం నడుస్తున్నామని ప్రతి కార్యకర్త కూడా నడవాలని పిలుపునిచ్చారు చరిత్ర మరువని నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో... మండల నాయకులతోపాటు.. మాజీ వార్డు సభ్యులు కొత్తపల్లి సిద్దులు ముదిరాజ్ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## శాశ్వతంగా ప్రజల హృదయాలలో... వైయస్సార్



( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 02:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బాలాపూర్ గ్రామంలో, అనంతరం, అల్మాస్ గూడ వైఎస్ఆర్ పార్క్ లో కాంగ్రెస్ పార్టీ మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డా. వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి వై ఎస్ ఆర్ గారి విగ్రహానికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ డా. వైయస్ రాజశేఖరరెడ్డి ప్రజల మనసుల్లో ఎప్పటికీ చిరస్మరణీయులుగా నిలిచిపోయారన్నారు. ఆయన చేపట్టిన ప్రజాకర్షక పథకాలు రైతు పేదల సంక్షేమం పట్ల వారు అందించిన ప్రోత్సాహం, ఆరోగ్య శ్రీ, 108 లాంటి పథకాలు ఆయనను శాశ్వతంగా ప్రజల హృదయాలలో నిలిచిపోయేలా చేశాయన్నారు. మనమంతా ఆయన ఆలోచనలను సిద్ధాంతాలను అనుసరించి ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడం కర్తవ్యం గా భావించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, ఎర్ర జైహింద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, విచార్ విభాగ్ ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నాయకులు బలింగని జంగయ్య, బోయపల్లి వెంకటరెడ్డి, నవారు మల్లారెడ్డి, మల్గరి శ్రీధర్ రెడ్డి, వినోద్ నాయక్ , గట్టు బాలకృష్ణ, రామిడి రామకృష్ణారెడ్డి, బొల్లపల్లి కుమార్, వెంకటేష్ గౌడ్, రమేష్ గౌడ్, నీరుడు శ్రీరాములు, ఉమేష్, ఇక్కే శ్రీనివాస్, నరహరి గౌడ్, వంగేటి కొండల్ రెడ్డి, సంరెడ్డి గోవింద్ రెడ్డి, యాదయ్య, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, వై.ఎస్.ఆర్ అభిమానులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మహిళా సంఘాలు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు పాల్గొనడం జరిగింది.

## బీసీలది ఆత్మగౌరవ యుద్ధం..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 2 బీసీలు చేస్తున్నది ఓట్ల యుద్ధం కాదని అది ఆత్మగౌరవ యుద్ధం అని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు.మంగళవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయం బొమ్మగాని ధర్మ బిక్షం భవన్ నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ప్రస్తుతం ఉన్న తెలంగాణ సాధించుకునేందుకు ప్రాణాలు వదిలిన 1400 మందిలో 1300 మంది బీసీ లేనని, రాబోయే స్థానిక ఎన్నికలు కేవలం ఓట్ల పోరు కాదని అది బీసీ ఆత్మ గౌరవ పోరాటమని ఆయన స్పష్టం చేశారు.ఇక బీసీలు మౌనంగా ఉండే కాలం ముగిసిపోయిందని అగ్రకులాల కుట్రలు వారి పార్టీలను తిప్పికొట్టే సమయం ఆసన్నమైందని బీసీలను మోసం చేసిన బిజెపి పార్టీకి ఈసారి ఎవరు ఓటు వేయరాదని మన ఓటు మన గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని ఓటే మన ఆయుధం అని ఆయన అన్నారు ఒక్కొక్క బీసీ యువకుడు యువతీ వీధిలోకి దిగితే సమాజం మొత్తం గర్జనతో దద్దరిల్లిపోవాలని మన బీసీ బిడ్డలు తలెత్తి గర్వంగా బ్రతికే భవిష్యత్తు కోసం బాటలు వేసుకోవాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల సత్తా చాటాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లును షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చకుండా కాలయాపన చేస్తున్న బిజెపి వారి అధికార మదాన్ని బీసీలే తగ్గించాలని, యావత్తు బీసీ లోకం ఐక్యమై బీసీలకు ద్రోహం చేస్తున్న బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేసి ఆ పార్టీని రెండు పార్లమెంటు స్థానాలకు కుదించేలాగా బీసీలు పిడికిలి బిగించాలని ఆయన పిలుపునిచ్చారు




## అందరు దైవ భక్తి కలిగి ఉండాలి...

ఖిల్లా ఘనపూర్ మండల్ సెప్టెంబర్ 2మన సాక్షి గొంతుక: )వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండల కేంద్రం లో బజారు ఆంజనేయ స్వామి దేవాలయం లో హనుమాన్ చాలీసా పారాయణం 50 వ వారం గ్రామ పెద్దలు యువకులు పిల్లలు అందరం కలిసి విజవంతం గా జరుపుకున్నాం...



## ఎస్ ఐ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఓం కారం టీం సభ్యులు...

ఖిల్లా ఘనపూర్ మండల్ సెప్టెంబర్ 2(మన సాక్షి గొంతుక :)ఖిల్లా ఘనపూర్ మండలానికి నూతనంగా వచ్చిన ఎస్ ఐ వెంకటేష్ సార్ గారిని ఖిల్లా ఘనపూర్మండల కేంద్రం లో గల కుమ్మరి గేరి ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఏ డ వల్లి శ్రీదేవి విజయ్ కుమార్ బృందం తూర్పుగోదావరి జిల్లా ఆంధ్రప్రదేశ్ వారిచే బుర్ర కథ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ఆహ్వానించడం జరిగింది..

## ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమం...



ఖిల్లా ఘనపూర్ మండల్ సెప్టెంబర్ 02(మన సాక్షి గొంతుక :)వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండల్ కేంద్రం లో వెలిసిన గణేష్ నవరాత్రులలో భాగంగా ఈరోజు అన్న దాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు ఆదర్శ యువజన సంఘమ్ సభ్యులు చుట్టూ పక్క గ్రామాల ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు...




## కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ధర్నా కార్యక్రమం

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు

ముస్తాబాద్ మండల కేంద్రంలో రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినదిస్తూ ధర్నా కార్యక్రమం చేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి కాంగ్రెస్ నాయకులకు బుద్ధి రావాలని జ్ఞానాన్ని ప్రసాదించమని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.

## రహదారి గోతులు పూడ్చిన రూరల్ పోలీసులు



ప్రజా గొంతుక / శంషాబాద్:వర్షాల కారణంగా పాడైన బెంగళూరు జాతీయ రహదారి మరమ్మత్తులకు శంషాబాద్ రూరల్ పోలీసులు స్వయంగా రంగంలోకి దిగారు. గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాల వలన రహదారి గోతులుగా మారి, వాహన రాకపోకలకు అంతరాయం కలిగించడమే కాకుండా ప్రమాదాలకు దారితీస్తున్నాయి. ఈ సమస్యను గమనించిన రూరల్ సీఐ కే. నరేందర్ రెడ్డి ఆదేశాలతో పోలీసులు ముందడుగు వేశారు.సాధారణంగా ఆర్ అండ్ బీ శాఖ చేపట్టాల్సిన పనిని తమ భుజాలపై వేసుకుని, సిమెంట్ కాంక్రీట్‌తో గోతులను పూడ్చి వాహనదారులకు ఊరట కలిగించారు. ప్రజా సమస్యలను అర్థం చేసుకుని తక్షణమే స్పందించిన రూరల్ పోలీసుల చర్యను వాహనదారులు, స్థానికులు హర్షించారు."ప్రజల సౌకర్యం కోసం శ్రమించడం పోలీసుల సేవాస్ఫూర్తికి నిదర్శనం" అని పలువురు అభిప్రాయపడ్డారు.

## రాత్రికి రాత్రే సమాధులు మాయం



మన సాక్షి గొంతుక ప్రతినిది మహేశ్వరం సెప్టెంబర్ 02:(చిక్కిరి శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని డబిల్ గుడా గ్రామంలో.. బిజెపి మహేశ్వరం మండల్ అధ్యక్షులు యాదీష్ మాట్లాడుతూ. సమాధుల తీసేటప్పుడు కుటుంబ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఎలా తీస్తారు అంటూ.. ఎంతటి వారైనా సరే దళితులకు న్యాయం జరిగేంత వరకు బిజెపి పార్టీ అండగా ఉంటుంది అంటూ... రాత్రికి రాత్రి సమాధులు మాయం... పూర్వీకుల ఆస్తికలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న కుటుంబీకులు... ఓ రియల్ టర్ పై కుటుంబీకుల ఆరోపణ. న్యాయం చేయాలని విన్నపం. దళితుల స్మశాన వాటికలో గోరీలను కూల్చేసి, బొందలు తవ్వి, అందులో అస్థికలను మాయం చేశాడు ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఈ ఘటన సోమవారం చోటుచేసుకుంది గ్రామస్తులు వివరాల ప్రకారం.. డబిల్ గూడా దళిత కుటుంబానికి చెందిన జన్నపాక కుటుంబ సభ్యులు సొంత వ్యవసాయ భూమిలో సమాధులు పెట్టుకున్నారు స్థలాన్ని వదిలేసి 2006లో హైదరాబాద్కు చెందిన ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారికి భూమిని విక్రయించారు ఈ భూమి ముగ్గురి చేతులు మారింది స్మశాన వాటిక స్థలంలో ఇప్పటికే గోరీలు నిర్మించారు వీటిని తొలగించాలని కొద్ది రోజులుగా ప్రణాళికలు వేస్తున్న ఆయన ఆదివారం అర్ధరాత్రి తన అనుచరులతో గోరిలను తవ్వేసి అందులో అస్థికలను మాయం చేశారు సోమవారం తెల్లవారుజామున ఇది గమనించిన బాధ్యత కుటుంబ సభ్యులు పూర్ణ విలపించారు కనీసం సమాచారం ఇవ్వకుండా తమ పొలంలోని గోరీలను ధ్వంసం చేయడంతో పాటు అస్థికలను ఆనవాళ్లను కూడా లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ సమాధులను తీసేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని జనపగా బాలమని అంజమ్మ బాలు రాములు తదితరులు డిమాండ్ చేశారు ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు ఈ ఘటనపై బిజెపి పార్టీ మహేశ్వరం మండల్ అధ్యక్షులు టి యాదేశ్ తీవ్రంగా ఖండిస్తూ... కుటుంబ సభ్యులకు.. అస్థికలను అందజేయకపోతే.. బిజెపి పార్టీ నాయకులతో పాటు... దళిత నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు టి యదీష్ ఆగ్రహం వ్యక్తం చేశారు

## ఘనంగా జర్నలిస్టు అప్సర్ భాయ్ జన్మదిన వేడుకలు

కేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొనడం విశేషం



షాద్‌నగర్, సెప్టెంబర్ 2 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):షాద్‌నగర్ నియోజకవర్గ సీనియర్ జర్నలిస్టు, %ూా%6 టీవీ అధినేత అప్సర్ భాయ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సీనియర్ జర్నలిస్టు కేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సహచర జర్నలిస్టులు, మిత్రులు పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా అప్సర్ భాయ్‌ను శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు.జర్నలిస్టు కేపీ మాట్లాడుతూ"అప్సర్ భాయ్ గత 27 సంవత్సరాలుగా జర్నలిజంలో అహర్నిశలు సేవలందిస్తున్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ సమాజంలో సత్యాన్ని వెలుగులోకి తీసుకొచ్చారు. %ూా%6 టీవీ అనే వేదికను ఏర్పాటు చేసి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసారు. పలు ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించగలిగారు. జర్నలిస్టుగా ఆయన భవిష్యత్తులో మరిన్ని శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాను" అని కేపీ అభినందించారు.జర్నలిస్టు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ'అప్సర్ భాయ్ లాంటి అనుభవజ్ఞులు జర్నలిజానికి అద్దం పట్టే వ్యక్తులు. 27 ఏళ్ల నిరంతర కృషి ఆయన కట్టుబాటు, నిబద్ధతకు నిదర్శనం. షాద్‌నగర్‌లో జర్నలిస్టుల మధ్య ఐక్యతను పెంపొందించడంలో అప్సర్ భాయ్ పాత్ర విశేషం. జర్నలిజం ఒక వృత్తి మాత్రమే కాదు, బాధ్యత అని ఆయన నిరూపించారు. భవిష్యత్తులో మరింత గొప్ప స్థాయికి చేరుకోవాలని కోరుకుంటున్నాను" అని రాఘవేందర్ గౌడ్ అన్నారు.జన్మదినం జరుపుకున్న జర్నలిస్టు అప్సర్ భాయ్ మాట్లాడుతూ"నా పయనం జర్నలిజంలో ఇప్పటివరకు 27 ఏళ్లు పూర్తయింది. ఈ కాలంలో ఎన్నో సవాళ్లు ఎదురైనా, నిజాయితీతో పనిచేయడం నా లక్ష్యం. %ూా%6 టీవీ స్థాపించడం వెనుక ఉద్దేశం ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించడం. నన్ను గౌరవించిన సహచర జర్నలిస్టులకు, స్నేహితులకు హృదయపూర్వక ధన్యవాదాలు. నిండైన ఆశీర్వాదాలతో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను" అని అప్సర్ భాయ్ అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు, మిత్రులు పాల్గొని పుట్టినరోజు వేడుకను ఘనవంతం చేశారు.



## బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ ని.. కలిసిన కలకోటి రామన్న

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 02': ) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో... బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రం శేఖర్ కి తెలంగాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకోటి రామన్న బందల యాదగిరి, పంతజాల భవాని,అల్వాలాల వెంకన్న, మల్లేష్, నర్సింగ్ రావు,ఎసుపాదం తదితరులు పాల్గొన్నారు



## బీడు భూముల్లో నీళ్లు పారించి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తే సీబీఐ కేసులా.

(మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 02:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో.... మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.... బీడు భూముల్లో నీళ్లు పారించి కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తే సిబిఐ కేసుల సిగ్గు సిగ్గు అని రేవంత్ సర్కార్ ను దుయ్యబట్టారు కాలేశ్వరం పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని నిరసిస్తూ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బాలాపూర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి పాదయాత్రగా జయశంకర్ సార్ విగ్రహం వరకు వెళ్లి పూలమాలలు సమర్పించి, వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, "తెలంగాణను పచ్చని గడ్డగా మార్చిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలను ప్రజల ముందుంచి బహిర్గతం చేస్తాం" అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ హోయ్చుతం శ్రీధర్, చిలకమర్రి నరసింహ, మురుకుంట్ల అరవింద్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అరకల కామేష్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## జనం గుండెల్లో చెరగని ముద్ర వైఎస్ఆర్....

రాజకీయ విశ్లేషకులు శివ రామకృష్ణ...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 2 హైదరాబాద్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి శివ రామకృష్ణ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపర భగీరథుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయాయని ఆయన అన్నారు. పేద ప్రజల కోసం వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి నిరంతరం ఆయన పరితపించేవారని ఆయన గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పరితపించి పేద ప్రజలకు సుపరిపాలన అందించిన మహానేత వైఎస్ఆర్ అని కొనియాడారు. ప్రతి పేదవాడి గుండెల్లో రాజశేఖర్ రెడ్డి ఉన్నారని రాష్ట్రంలో మైనారిటీ లకు 4% రిజర్వేషన్ తెచ్చింది రాజశేఖర్ రెడ్డి అని, జలయజ్ఞం అపదలో ఫోన్ చేస్తే 108,104 కుయ్ కుయ్ అంటు ప్రతి గ్రామం లో పేదల చెంతన ప్రత్యక్షం అవుతున్నయంటే అది వైయస్సార్ చలువే అని శివ రామకృష్ణ అన్నారు.

మన సాక్షి గొంతుక

బుధవారం3 సెప్టెంబర్2025



# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

### కాళేశ్వరం పై సీబీఐ విచారణ ప్రజల దృష్టి మళ్లించేందుకే : బీఆర్ఎస్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 3 (ప్రజా గొంతుక):రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని దుర్గా నగర్ చౌరస్తాలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ పార్టీ నేతలు దహనం చేసి నిరసన తెలిపారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఆందోళన జరిగింది.ఈ సందర్భంగా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పార్టీ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్ కురుమ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గుమికూడి సీఎం దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహించారు. అనంతరం దగ్ధం చేసి "ముఖ్యమంత్రి డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ%కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ అనేది ఒక పార్టీపై దాడి కాదని, మొత్తంగా తెలంగాణను ఎడారిగా మార్చే కుట్రలో భాగమని విమర్శించారు.సీఎం రేవంత్ రెడ్డి కక్షపూరిత చర్యలకు పాల్పడి ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులకు యూరియా ఇవ్వకుండా మోసం చేస్తూ, కేసీఆర్‌పై సీబీఐ కేసు అంటూ ప్రజల దృష్టి మళ్లిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.మాజీ సీఎం కేసీఆర్ రైతు సంక్షేమం కోసం కృషి చేస్తే, ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ నేతలకు సిగ్గుచేటని వ్యాఖ్యానించారు.పెద్ద ఎత్తున పాల్గొన్న నేతలుఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు రాము యాదవ్, యువజన విభాగం అధ్యక్షుడు అక్కెం రాఘవేందర్ యాదవ్, మంచర్ల చిరంజీవి, ఎడ్లకాడి సూర్యం, రాజేష్ యాదవ్, ఈర్లపల్లి ప్రవీణ్, ఆప్కో రాజు, జగదీష్, సరికొండ దుర్గేష్, ఈశ్వర్, జె.సునీల్, జగన్, చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మి, సరితా మహేష్, నరేష్ యాదవ్, అరుణ్ ముదిరాజ్, భూదేవి, అరుణ రెడ్డి, పద్మమ్మ, పుష్పమ్మ, సుగుణమ్మ, వెంకటరమణ, భాస్కర్, వినోద్ గౌడ్, బిఆర్ఎస్వి మధు చారి, శేఖర్ కాంతు (శ్రీకాంత్), వెంకటేష్, ఎం.పి. రాఘవేందర్, మహేష్, ప్రశాంత్, కుమార్, అశోక్, రాజు, శ్రీకాంత్, పోతరాజు రమేష్, అశోక్ కుమార్, నరసింహ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.ఆందోళన అనంతరం నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై నినాదాలు చేస్తూ%శా% రాబోయేది మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమేనని విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఈనెల 8న కందుకూరుకి మందకృష్ణ మాదిగ రాక



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 02) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం కేంద్రంలో.. రఘుపతి కాంప్లెక్స్ లో ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ పి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండలం ఇన్చార్జి బక్కని రవి మాదిగమాట్లాడుతూ. కందుకూరు మండలానికి. 8 తేదీన పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ రావడం జరుగుతుంది వికలాంగులు 6000. వృద్ధులు 4000. వితంతువులకు 4000 పె పెంచాలని డిమాండ్తో మందకృష్ణ మాదిగ రావడం జరుగుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే వికలాంగుల 6000 వేలు ఇస్తామని వృద్ధులకు వితంతువులకు 4000 ఇస్తామని 20 నెలలు గడుస్తున్న ఇప్పటికీ ఇవ్వకపోవడానికి నివసిస్తూ కందుకూరు మండల కేంద్రంలో వికలాంగులు వృద్ధులు వితంతువుల పింఛన్దారుల మహాసభ నిర్వహిస్తున్నాం కాబట్టి మహేశ్వరం మండలం నుండి ప్రతి గ్రామం నుండి వికలాంగులను వృద్ధులను వితంతువులను తరలించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు జంగన్న మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎర్ర నవీన్ కుమార్ మాదిగ మండల ప్రధాన కార్యదర్శి నడుక్కూడా అర్జున్ మాదిగ వర్కల కుమార్ మాదిగ పెండ్యాల మల్లేష్ మాదిగ యాదయ్య మాదిగ విజయ్ మాదిగ సురేష్ మాదిగ రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# మహేశ్వరం గడ్డపై.. కవితమ్మకు మద్దతుగా అభిమానులు



( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 02:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో.... జరుగుతున్న రాజకీయ పరిణామాలను బట్టి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సమితి వ్యవస్థాపకుడు పల్నాటి నరేష్ మాట్లాడుతూ... మా నాయకురాలు అయినటువంటి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలుని బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన విషయం అందరికీ తెలిసిందే.. తప్పకుండా కవితమ్మ ఎలాంటి నిర్ణయం తీసుకున్న .. మహేశ్వరం గడ్డపై పెద్ద ఎత్తున అభిమానులు తల్లి రావడం జరుగుతుంది పల్నాటి నరేష్ నేత తెలంగాణ జాగృతి నాయకులు



### బిఆర్ఎస్ నాయకులు చేసిన ధర్నాను తీవ్రంగా

# ఖండించిన కాంగ్రెస్ పార్టీ

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగస్టు 2 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని గత పాలకులు కమిషన్ల కోసం కక్కుర్తి పడి కాళేశ్వరం ప్రాజెక్టును సరైన అనుమతులు లేకుండా లోపాలతో నిర్మించి అప్పుల రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బిఆర్ఎస్ నాయకులు నేడు తెలంగాణ రాష్ట్ర రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ లో లోపాలు ఉన్నాయి అని అసెంబ్లీలో చర్చించి వాటికి కారణమైన వారిని శిక్షించాలి అని కాళేశ్వరం నివేదికను సీబీఐ కి అప్పగించగా ఈ బిఆర్ఎస్ నాయకులు కాళేశ్వరం నివేదికను సీబీఐ కి అప్పగించకూడదు అని రోడ్ల పైకి వచ్చి ధర్నాలు చేయడం సిగ్గుచేటు మీ పార్టీ ఎమ్మెల్సీ కవిత కాళేశ్వరం ప్రాజెక్టులో బారి కుంభకోణం జరిగింది దానికి కారణం మాజీ మంత్రి హరీష్ రావు రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావు అని చెప్పడం వలన పార్టీ పరువు పోతుంది అని ఆ విషయాన్ని డైవర్ట్ చేయడానికి ఈ రోజు బిఆర్ఎస్ నాయకులు ధర్నా చేస్తున్నారని అనిపించారు,తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి నేడు పేద ప్రజలకి ఇందిరమ్మ పథకం కింద ఇల్లు నిర్మాణం చేపడుతుంది,గడిచిన 10 సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు మా ప్రభుత్వం వచ్చాక అర్హులందరికీ రేషన్ కార్డులు ఇచి సన్నబియ్యం అందిస్తున్నామన్నారు వాటి వల్ల ప్రజలలో మాకు వచ్చే ఆదరణ చూసి ఓర్వలేక నేడు రోడ్ల పైకి వచి కాళేశ్వరం అని ధర్నాలు చేయడం సరి కాదు అని వారిని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ రాస్తారోకో

సెప్టెంబర్ 2 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే,మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు,కాళేశ్వరంపైన కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలకు నిరసనగా రాయగిరి- మోత్కూర్ రహదారి పై ఆత్మకూరు మండల కేంద్రంలో,బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో,నిర్వహించారు,ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని అసత్య ఆరోపణలు చేస్తూ,సిబిఐకి అప్పగించి కెసిఆర్ పై కేసులు పెట్టాలని చూస్తే ఆయన కడిగిన ముత్యం లా బయటకు వస్తారని అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో కనీసం రైతులకు యూరియా ఇవ్వలేని దుర్మార్గమైన పాలన రేవంత్ రెడ్డి పాలన అని అన్నారు,పరిపాలన చేతకాని దద్దమ్మ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారని ఎద్దేవ చేశారు,ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోరే బిక్షపతి,బీసు ధనలక్ష్మి,మామిడి శ్రీనివాస్ రెడ్డి, గజ్జెల్లి శంకర్,అబ్బ సాయిలు, బూడిద రాములు,కోడిమ్యాల యాదగిరిగౌడ్,సోలిపురం అరుణ,అజీముద్దీన్,కాలే మల్లేశం, నాయిని నరసింహారెడ్డి,శశికళ, ఎలగందుల విజయ్,దుంప పరుశురాం,మచ్చ నగేష్, పరుశరాములు,వెంకట్ రెడ్డి,రంగ సత్యనారాయణ,నాతి స్వామి,నాతి రాజు,మజ్జిగ రాంబాబు,మాద సత్తయ్య,గట్టు శంకర్,బూడిద వెంకన్న,కొమ్మరాజుల శ్రీను,లోడి మధు,గట్టు విశాల్ మరియు రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,




# ఉచిత వైద్య శిబిరం

### ఏర్పాటు చేసిన కె హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి

సెప్టెంబర్ 2 మన సాక్షి గొంతుక యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం)మండల పరిధి లో రాఘవాపురం గ్రామంలో మల్లారెడ్డి నారాయణరెడ్డి హాస్పటల్ వారి అనుబంధంతో కె హెచ్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు,పలు సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ఉచిత వైద్య పరీక్షలు వినియోగించుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ దొంద కమలమ్మ పురుషోత్తం రెడ్డి, వైద్య బృందం,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,



# బిఆర్ఎస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు

సెప్టెంబర్ 2 మన సాక్షి గొంతుక యాదాద్రి భువనగిరి జిల్లాఆత్మకూర్(ఎం)మండల కేంద్రం లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలోమండల మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూబిఆర్ఎస్ పార్టీకి నష్టం చేస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను పార్టీ నుండి సస్పెండ్ చేసినందుకు కృతజ్ఞతలు,గత కొన్ని సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీలో పదవులు అనుభవించి కష్టకాలంలో పార్టీకి ద్రోహం చేస్తున్న కల్వకుంట్ల కవితను,బిఆర్ఎస్ పార్టీ పెద్దలు క్రమశిక్షణ చర్యలు తీసుకుని,పార్టీ నుంచి తొలగించి మంచి నిర్ణయం తీసుకున్నారని అన్నారు,ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మహిళా విభాగం నాయకురాలు బిసు ధనలక్ష్మి , నాయనీ శశికళ, మల్లమ్మ ,నవనీత తదితరులు పాల్గొన్నారు,



### శంషాబాద్ మండలంలో

# వినాయక నిమజ్జనాలకు తేదీ ఖరారు

మన సాక్షి గొంతుక/శంషాబాద్శంషాబాద్ మున్సిపల్ మండల పరిధిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల నిమజ్జనానికి అధికారులు తేదీని ఖరారు చేశారు.మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు ఆధ్వర్యంలో, రాఘవేందర్ పండిత్ సమక్షంలో వివిధ పార్టీల పెద్దలతో జరిగిన సమావేశంలో ఈనెల 6వ తేదీ శనివారం నాడు శంషాబాద్ మున్సిపాలిటీతో పాటు గ్రామపంచాయతీల పరిధిలోని వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయాలని నిర్ణయించారు.సెప్టెంబర్ 7వ తేదీ ఆదివారం చంద్రగ్రహణం ఉన్నందున, ఆరవ తేదీ శనివారమే నిమజ్జనం నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు.నిమజ్జన ఏర్పాట్లు పూర్తి,కమిషనర్ సుమన్ రావు మాట్లాడుతూ భక్తులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని 6వ తేదీ ఉదయం నుంచి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు.నిమజ్జనాల సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు, ట్రాన్స్కో, జలమండలి, మున్సిపల్ అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేపడుతున్నారని తెలిపారు.చెరువులు, కుంటలు, జలాశయాల వద్ద క్రేన్లు, గజఈతగాళ్లు మరియు అవసరమైన అన్ని సదుపాయాలను సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రజలంతా సహకరించి నిమజ్జనాలు శాంతియుత వాతావరణంలో జరగాలని ఆయన విజ్ఞప్తి చేశారు.సమావేశంలో పాల్గొన్న వారు..ఈ సమావేశంలో వివిధ పార్టీలకు చెందిన నేతలు డాక్టర్ ప్రేమ్ రాజ్, దూడల వెంకటేష్ గౌడ్, చేవెళ్ల ప్రసాద్, శ్రీనివాస్ గౌడ్, దేవేందర్, జి.ఎస్. ప్రభాకర్ తదితరులతో పాటు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



### జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా ప్రధాన

# కార్యదర్శిగా గడ్డం నాగరాజు

అక్టోబర్2మనసాక్షిగొంతుకయాదాద్రిభువనగిరిజిల్లాఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని తుక్కాపురం గ్రామానికి చెందిన గడ్డం నాగరాజు ను,జాతీయ మానవ హక్కుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ,జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు యేల్లంల శ్రీధర్ రెడ్డి భువనగిరిలో నియామక పత్రాన్ని అందజేశారు,ఈ సందర్భంగా గడ్డం నాగరాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షులు ఎండి యాసీన్ కి,రాష్ట్ర అధ్యక్షులు బద్దిపడిగా శ్రీనివాస్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు యెల్లంల శ్రీధర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,భారత దేశంలో మానవ హక్కులను పరిరక్షించడానికి ఏర్పాటైన సంఘమే మానవ హక్కుల సంఘం అని అన్నారు,ప్రజలకు సంపూర్ణ రక్షణ,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని కోరారు,జిల్లాలో మానవ హక్కుల సంఘం బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు,

# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్ట ఏర్పాట్లు



మన సాక్షి గొంతుక కోరుట్ల సెప్టెంబర్ 02 : గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు.మంగళవారం గణేష్ నిమజ్జన ప్రాంతాలైన జగిత్యాలలోని చింతకుంట చెరువు,కోరుట్లలోని అంబేద్కర్ కాలనీ దగ్గర పెద్ద వాగు, మెట్ పల్లిలోని వట్టి వాగును పరిశీలించారు.గణేష్ నిమజ్జన ప్రాంతాల్లో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమజ్జనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం గణేష్ నిమజ్జమం సులభంగా జరుగుటకు నిమజ్జన ప్రాంతాల్లో బారికేడింగ్ ను ఏర్పాటు చేయాలని, అవసరమైన క్రేన్లను, విగ్రహాల నిమజ్జనానికి సరిపోను తెప్పలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. నిమజ్జనం సమయంలో రద్దీని నియంత్రించడం, ప్రజల భద్రత వంటి అంశాలపై దృష్టి సారించాలని అధికారులకు వారు సూచించారు. ఆయా నిమజ్జన ప్రాంతాల్లో శానిటేషన్, తగినంత హై మాస్ట్ లైటింగ్, మంచినీటి సౌకర్యం, ఏర్పాట్లు ఉండేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్, నీటిపారుదల, విద్యుత్, అగ్నిమాపక పోలీసు శాఖల అధికారుల సమన్వయంతో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా చూడాలని అన్నారు. విగ్రహాల తరలింపు సమయంలో ఎక్కడ విద్యుత్ షాక్ గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.గణేష్ నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ ను సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతుల పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లాలో ఎత్తైన విగ్రహాల తరలింపు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు.విగ్రహాల తరలింపుకు అడ్డు వచ్చే విద్యుత్ వైర్లను సరిచేయాలని తెలిపారు.నిమజ్జనం ప్రశాంత వాతావరణం లో జరిగే విధంగా చూడాలని, చెరువులో నీటి మట్టం ఎక్కువగా ఉన్నందున గజ ఈతగాళ్లు అందుబాటు లో ఉండేలా సంసిద్ధం గా ఉండాలని అన్నారు.అధికారులు సమన్వయంతో నిమజ్జన ప్రాంతాలలో ఏర్పాట్లను పూర్తి చేసి విధులను నిర్వర్తించాలన్నారు. నిమజ్జన ప్రదేశాలలో తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.వాహనాల రాకపోకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంతంగా నిమజ్జనం జరిగేలా అన్ని చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీఓలు మధు సుధన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, డిఎస్పీ రఘు చందర్, రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల, విద్యుత్, పోలీసు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వివేక్ కు వినతి పత్రం అందజేసిన డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 2 హైదరాబాద్ భీమారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మైనింగ్ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామిని మంగళవారం మర్యాదపూర్వకంగా తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ కలసి గొల్ల కురుమల ఆర్థిక అభివృద్ధి సమస్యలపై వినతిపత్రం అందజేశారు, అశోక్ మాట్లాడుతూ నూతన జిల్లాలు ఏర్పడిన తర్వాత సహకార సంఘాలను విభజన చేసి సహకార సంఘాలకు ఎన్నికలు జరపాలని చిన్నాభిన్నమై వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తగిన న్యాయం చేయాలని గొర్రెలు మేకలు బర్రెలు 80% సబ్సిడీతో లోన్లు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్రంలో పాడి పశువులు గొర్రెలు మేకలను అడవిలో మేపుకొనుటకు హక్కులని కల్పించాలని ప్రమాదవశాత్తు మరణించిన జీవాలకు గొర్రెల,మేకల,పాడి పశువులకు,నష్టపరిహారం ఇవ్వాలని చదువుకున్న యువతి యువకులకు పశుసంవర్ధక శాఖలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు, పాలఉత్పత్తి అభివృద్ధి చెందడానికి మినీ పాల డైరీలకు 80% సబ్సిడీ ఇవ్వాలని 50 ఏళ్లు దాటిన గొర్రె కాపర్లకు రూ,5 వందల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు,ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరులకు రూ,15 లక్షల ప్రమాద బీమా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు,బిసి 42% రిజర్వేషన్ త్వరగా అమలుపరచాలని స్థానిక ఎన్నికల్లో జెడ్పిటిసి ఎంపిటిసి సర్పంచుల,విద్యా ఉద్యోగాల్లో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలని అభిప్రాయపడ్డారు మండలానికి ఒక వారసంత నియోజకవర్గానికి ఒక్క కమ్యూనిటీ హాల్ జిల్లాకు ఒక మానస విక్రియ కేంద్రం కేటాయించాలని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కు పలు డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు,ఈ సందర్భంగా ఇట్టి సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి గొల్ల కురుమలకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని అశోక్ తెలిపారు,మంత్రికి వినతిపత్రం ఇచ్చిన వారిలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోడేటి రవి,భీమారం మండల తాజా మాజీ జడ్పిటిసి భూక్య తిరుమల,లక్ష్మణ్, నియోజకవర్గ అధ్యక్షులు పోతం సమ్మన్న యాదవ్, మండల గౌరవ అధ్యక్షులు వేల్పుల పర్వతాలు యాదవ్, కొమ్ము లింగన్న యాదవ్, యూత్ అధ్యక్షులు బోయిని శ్రీనివాస్ యాదవ్,ఉష్కమల్ల శ్రీనివాస్,కొత్త సత్తిరెడ్డి,ఫక్రుద్దీన్, రాజేష్,కృష్ణ మూర్తి,తదితర పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 2 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో ఈ రోజు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల మనసుల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయిన మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 16వ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వైయస్సార్ చేసిన సేవలు మరువలేనివి,పేదలకి ఉచిత విద్యుత్,పంట నష్టం జరిగిన రైతులకి భరోసా,పేదలకి ఉచిత వైద్యసేవలు అందించడానికి ఆరోగ్యశ్రీ ప్రారంభించారు,వృద్ధాప్య పింఛన్లు,పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్,దళితులు,వెనకబడిన వర్గాల అభివృద్ధికి అనేక పథకాలను,పేదలకు గృహ నిర్మాణా పథకాలు,ఐటీ రంగం,పరిశ్రమలకు ప్రోత్సాహం,రోడ్లు,విద్యుత్,మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేసారు అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్ గారు మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్ సరసాని తిరుపతి రెడ్డి శనిగారపు మల్లేశం ఇర్నల రాజేశ్వర్ రావు పురంశెట్టి వెంకటేశం రాజయ్యా మాజీ ఎంపీటీసీ సభ్యులు దాసరి తిరుపతి గౌడ్ మాజీ ఉపసర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్ అవునూరి శ్రీధర్ కస్తూరి హరికిరన్ కొమురయ్య మార్కెట్ డైరెక్టర్లు ఓరుగంటి తిరుపతి కొక్కుల జలంధర్ చాడ సత్తయ్య కట్ట లక్ష్మణ్ రావు సింగిల్ విండో డైరెక్టర్ జలంధర్ పట్టణ అధ్యక్షులు నేరెళ్ళ మహేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురంశెట్టి గౌతంరాజ్ బీసీ సెల్ మండల అధ్యక్షులు కాషా గంగాధర్ నాయకులు రాజారావు గురిజాల బుచ్చిరెడ్డి తాడురి సత్యనారాణ ఆకుల సుమన్ గౌడ్ గడ్డం తిరుపతి రెడ్డి కసారపు ప్రవీణ్ గౌడ్ కోంఢ్రా గంగారెడ్డి లగపతి రెడ్డి పస్తం నారాయణ సుద్దాల శేఖర్ బుర్ర భూమయ్యా తుల్ల అజయ్ జెల్ల అనిల్ యాదవ్ సత్యనారాయణ రెడ్డి మల్లారెడ్డి రంగు శ్రీను తాడగొండ విజయ్ చెవులమద్ది గంగాధర్ నక్క విజయ గంగమల్లు దేవరకొండ శ్యామ్ సుందర్ గడప రవి సంగెం తిరుపతి ప్రశాంత్ భీమా మహేష్ దాసరి వెంకటేష్ నల్ల విక్రమ్ రెడ్డి ఎనగంధుల రాకేష్ కంది వెంకటేష్ రామడుగు తిరుపతి రాజు రాజేందర్ మ్యాదరి రమేష్ వర్ద మహేష్ మానల నరేష్ సిరికొండ తిరుపతి తిరుపతి అంజి బైరం రవి కొమురయ్య జలిగామ నరేష్ మరంపెల్లి అర్జున్ నక్క గంగరాజం సాగర్ కందుకూరి శ్రీనివాస్ రవి గంగన్న చాడ వెంకటరమణ మరియు తదితరులు పాల్గొన్నారు.




# తొండుపల్లిలో గణేష్ నిమజ్జనానికి అన్నెపు ప్రభు ముదిరాజ్ ఆహ్వానం

### శివశంభో గణేష్ యూత్ అసోసియేషన్ ఘన సన్మానం

శంషాబాద్, సెప్టెంబర్ 3 (మన సాక్షి గొంతుక):తొండుపల్లిలో జరగబోయే వినాయక నిమజ్జన కార్యక్రమానికి ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంగం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజ్‌ని ముఖ్య అతిథిగా ఆహ్వానించిండి శివశంభో గణేష్ యూత్ అసోసియేషన్ సభ్యులు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు ఘనంగా సన్మానించిరి.ఈ సందర్భం లో అన్నెపు ప్రభు ముదిరాజ్ మాట్లాడుతూ, “వినాయక నవరాత్రి ఉత్సవాలు మన ఆధ్యాత్మిక సంప్రదాయానికి ప్రతీక. నిమజ్జనాలు శాంతియుతంగా, భక్తి శ్రద్ధలతో జరగాలని కోరుకుంటున్నా. యువత ఇలా కలిసికట్టుగా ముందుండి ఉత్సవాలు నిర్వహించడం చాలా ఆనందకరం. సమాజం ముందుకి నడిపించేది ఇలాంటివి సేవా కార్యక్రమాలే” అని అన్నరు.కార్యక్రమంలో కమల్, గణేష్, వాసు, హర్షవర్ధన్, అర్జున్, మణికంఠ, నాగరాజు తదితరులు పాల్గొన్నరు.

# ప్రకాష్‌నగర్ వినాయక మండపాన్ని సందర్శించిన సిపిఐ నేతలు



శంషాబాద్, సెప్టెంబర్ 2(మన సాక్షి గొంతుక)శంషాబాద్ మండల పరిధిలోని ప్రకాష్‌నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సోమవారం సిపిఐ రాష్ట్ర సమితి నాయకుడు పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ రేఖ, గణేష్ గుప్తతో పాటు పలువురు నేతలు సందర్శించారు. గణనాథుని పూజలో పాల్గొని ప్రత్యేక దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర నాయకుడు పర్వతాలు మాట్లాడుతూ, “వినాయక నవరాత్రులు భక్తి, ఐక్యతకు ప్రతీక. ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలి” అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ రేఖ, గణేష్ గుప్త మాట్లాడుతూ, “వినాయక నవరాత్రులు సామాజిక సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే వేళ. ప్రజలు, ముఖ్యంగా యువత సత్సంకల్పాలతో ఉత్సవాల్లో పాల్గొనాలి” అని కోరారు.కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యుడు రాచమల్ల యాదగిరి, మండల కార్యదర్శి నర్రగిరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ కాముని చెరువులో నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన



శంషాబాద్, సెప్టెంబర్ 3:మన సాక్షి గొంతుక)వినాయక నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో శంషాబాద్ మున్సిపల్ అధికారులు కాముని చెరువులో వినాయక నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మంగళవారం ఈ ఏర్పాట్లను మాజీ కౌన్సిలర్ అజయ్, యువ నాయకుడు తోకల మురళీకృష్ణ ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వినాయక నిమజ్జనం కోసం వచ్చే భక్తులంతా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా కరెంటు వైర్లకు తగలకుండా జాగ్రత్తలు పాటించాలని, శాంతియుత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలు పూర్తిచేయాలని కోరారు. మున్సిపల్ అధికారులు భక్తుల సౌకర్యం కోసం క్రేన్లు, లైటింగ్, భద్రతా చర్యలు వంటి అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేపట్టాలని సూచించారు.

# గుర్రంపాడు ప్రజలకి విజ్ఞప్తి




మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపాడు మండల పరిధిలోగల గ్రామాలలోనీ వినాయకుని నిమజ్జన సమయంలో డీజే లకు అనుమతి లేదు ఒకవేళ డీజేలు పెడితే డీజే ను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయి అలాగే నిమజ్జన సమయంలో నియమ నిబంధనలు పాటిస్తూ తగు జాగ్రత్తలతో నవరాత్రుల వినాయక నిమజ్జనం ను సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోవాలని గుర్రంపోడు మండల ఎస్సై పసుపులేటి మధు కోరారు.

## టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా మహాసభలు

# విజయవంతం చేయాలి

### మహేశ్వరంలో 26న జరగనున్న మహాసభలపై బి.దేవేందర్ పిలుపు



శంషాబాద్, సెప్టెంబర్ 3 (మన సాక్షి గొంతుక): ఈనెల 26న మహేశ్వరంలో జరగనున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రంగారెడ్డి జిల్లా మహాసభలను ఘనవిజయవంతం చేయాలని యూనియన్ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు బి.దేవేందర్ పిలుపునిచ్చారు. శంషాబాద్ సిద్ధాంతిలోని బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్లో మంగళవారం రాజేంద్రనగర్ డివిజన్ సమావేశం జరిగింది. అధ్యక్షతన అలమనేటి గోపాల్, కార్యదర్శి ఇలిటం బుచ్చన్న నివేదిక సమర్పించారు. అనంతరం సభ్యుల అభిప్రాయాలతో జిల్లా మహాసభ విజయవంతం చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా బి.దేవేందర్ మాట్లాడుతూ, "జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాల్సిన అవసరం ఉంది. ఇళ్లు, హెల్త్ కార్డులు, ఉద్యోగ భద్రత, విద్యా రాయితీలు ఇప్పటికీ లభించలేదు. వృత్తి గౌరవాన్ని కాపాడుకోవడమే లక్ష్యంగా మహాసభల్లో ప్రతి ఒక్కరూ చురుగ్గా పాల్గొనాలి" అని పిలుపునిచ్చారు. కార్యదర్శి బుచ్చన్న మాట్లాడుతూ, "జిల్లా కమిటీ పిలుపు మేరకు కట్టుబడి పని చేస్తాం" అన్నారు. అధ్యక్షుడు గోపాల్ మాట్లాడుతూ, "తీసుకున్న నిర్ణయాలను వెంటనే అమలు చేస్తాం" అన్నారు. కార్యక్రమంలో సలహాదారు కె.యాదయ్య, కోశాధికారి భానుమూర్తి, ఉపాధ్యక్షులు పి.నర్సింహా యాదవ్, సహాయ కార్యదర్శులు యాదగిరి, మద్దూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## వైయస్సార్ చిత్రపటానికి పూల వేసి నివాళులు

# అర్పించిన కాంగ్రెస్ శ్రేణులు

మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్ జనహృదయ దివంగత నేత ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించిన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మల్లేశ్వరి, మాజీ ఎంపీపీ దార%శీ% ఆదిరెడ్డి, వెలుమ లక్ష్మారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, ముత్యాల రామలింగారెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నేరెళ్ల సతీష్ రెడ్డి, మ్యక లక్ష్మణ్, కంచర్ల లక్ష్మణాచారి, వీరబత్తిని ప్రసాద్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నాగులపేట సంజీవ్ , మిట్రీ శీను, నులుగొండ సురేష్ , మల్లయ్య, తాళ్ల హరినాథ్, నక్క అనిల్, తెడ్డు సురేష్, వీరబత్తిని పృధ్వీరాజ్, గడి అనిల్, మండల సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ సాయి, శంకర్ గౌడ్, రామగిరి మురళి, శంషుద్దీన్, సైదల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



# సంస్కృతి,సాంప్రదాయా లను కాపాడుకుందాం.!

ఫరూక్ నగర్ రూరల్,సెప్టెంబర్ 02: సంస్కృతి,సాంప్రదాయాలను వర్ధిల్లాలంటే హిందూవులం అందరం కలసి మన పండుగలను ఘనంగా నిర్వహించుకుందాం అంటూ పిలుపునిచ్చారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కమ్మధనం గ్రామానికి చెందిన బొమ్మా అంజయ్య గౌడ్...ఫరూక్ నగర్ మండలంలోని కమ్మదనం గ్రామంలో నవభారత్ యూత్



అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా గణపతి మండపం వద్ద మాజి ఎంపీటీసీ సభ్యురాలు బొమ్మా అరుణమ్మ అంజయ్య గౌడ్ దంపతులు,కుమారుడు వేణుగోపాల్ గౌడ్,వర్ణిక,మనవడు రేవంత్ గౌడ్ లతో కలసి పూజారి నల్లాన్ చక్రవర్తులు విక్రమార్కచార్యులు అరుణ అంజయ్య గౌడ్ దంపతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉండ్రాల్లా గణనాధుని నవరాత్రి ఉత్సవాలను భక్తులు,ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు. రోజుకో భక్తులు ప్రత్యేక పూజలతో వినాయకుడి సేవలో తరిస్తూన్నారు. పలు గ్రామాల్లో భక్తులకు అన్న వితరణ కార్యక్రమాన్ని చేస్తూ అటు భగవంతుడి సేవలో ఇటు భక్తుల సేవలో తరిస్తూన్నారు. అనంతరం బొమ్మా అరుణ అంజయ్య గౌడ్ కుటుంబ సభ్యులతో కలసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంజయ్య గౌడ్ మాట్లాడుతూ,,,విగ్నేశ్వరుని ఆశీస్సులు గ్రామం,మండలం, నియోజకవర్గం,రాష్ట్రం,దేశం ప్రజలపై ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. హిందూవుల ఆరాధ్య దైవాలను భక్తితో పూజించడం తో పాటు మన దేశ పట్టుకొమ్మలైన ఈ సాంప్రదాయాలను పండుగలను కులాల కతీతంగా అందరం కలిసి ఘనంగా నిర్వహించుకుందామని కోరారు. గ్రామాల్లో మన పండుగలను ఘనంగా నిర్వహించుకుందాం అంటూ అన్నారు. ఈ కార్యక్రమంలో నవభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు చెన్నయ్య, మాజి సర్పంచ్ నర్సింలు,గులాబీ శ్రీను,కె.నర్సింలు డి.రాజు,డి నవీన్,సి.శేఖర్,గ్రామ యువకులు,మహిళలు,చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# శోభాయమానంగా గణేశుని పూజలు



షాద్‌నగర్, సెప్టెంబర్ 2(మన సాక్షి గొంతుక)షాద్‌నగర్ భాగ్యనగర్ కాలనీలో గణేశుని పూజా కార్యక్రమం శోభాయమానంగా జరిగింది. స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి గణనాథుడి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగిళ్ల వెంకటేష్, బీసీ సేన జిల్లా ఉపాధ్యక్షుడు మేకల వెంకటేష్, షాద్‌నగర్ డివిజన్ బీసీసీ అధ్యక్షుడు కత్తి చంద్రశేఖర్, బీసీ సేన షాద్‌నగర్ తాలూకా అధ్యక్షుడు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ నాయకుడు ఆలుగడ్డ ప్రవీణ్ మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో సౌఖ్యం, శాంతి నెలవాలని ఆకాంక్షించారు. సమాజ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాగిళ్ల వెంకటేష్ మాట్లాడుతూ గణేశుని పూజలు ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ తరహా ఉత్సవాలు ప్రజల్లో భక్తి, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంచుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొని గణనాథుడిని ఆరాధించారు.

# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి




మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా బచ్చన్నపేటతమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నేడు చలో హైదరాబాద్ కి పిలుపునిచ్చారు ఆశా వర్కర్లు. ఈ సందర్భంగా మండల ఆశా వర్కర్ల సంఘం మండల అధ్యక్షురాలు మంజుల మాట్లాడుతూ తమ డిమాండ్లను రాష్ట్ర వార్తలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూఆరోగ్య శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. ఆశా వర్కర్ల చలో హైదరాబాద్ కార్యక్రమం యొక్క డిమాండ్స్ ను తెలియజేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం 18 వేల రూపాయల ఫిక్స్ డ్ వేతనం నిర్ణయించాలని కోరారు. అలాగే, 50 లక్షల ఇన్సూరెన్స్ చేయించాలని,రూ. 50 వేలు ఖర్చులు, ప్రమోషన్లు, ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వీటిని తక్షణమే అమలు చేయకపోతే,ఆశా వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో ఆరోగ్య శాఖ కమీషనర్ కార్యాలయం దగ్గర ధర్నా చేపట్టనున్నామని పేర్కొన్నారు. ఆశా వర్కర్ల యూనియన్ చలో హైదరాబాద్ కి పిలుపునివ్వడంతో పోలీసులు ఒక్కసారిగా అలర్ట్ అయ్యారు. దీంతో ఎక్కడికక్కడ ఆశా వర్కర్లను అరెస్ట్ చేస్తున్నారు. ఉదయం నుంచే ఎవరు సమ్మెలో పాల్గొనకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు. బచ్చన్నపేట నుంచి బయలుదేరిన ఆశ వర్కర్లను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. హైదరాబాద్ లో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు ఎలాంటి నిరసనలకు పర్మిషన్ లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో అనిత, సంధ్య, అరుణ, శారద, మల్లిక, పద్మ, గంగం అనిత, కనకధార, కావ్య తదితరులు పాల్గొన్నారు.



# పల్లా ప్రభంజనం

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇటీవల ప్రమాదంలో గాయపడి కోలుకున్న తర్వాత మొదటిసారిగా జనగామ నియోజక వర్గంలోనీ బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామం లో బిఆర్ఎస్ మండల నాయకులు ఘన స్వాగతం పలికారు. కెసిఆర్ చౌరస్తా నుండి బచ్చన్నపేట చౌరస్తా వరకు పాదయాత్ర నిర్వహించారు. టపాసులు పేల్చుతూ జై పల్లా అంటూ నినాదాలు చేస్తూ గజమాలతో ఘనంగా ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి బచ్చన్నపేట మండలంలో ప్రతి గ్రామం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడ మీటింగులు పెట్టిన కెసిఆర్ బచ్చన్నపేట గురించి మాట్లాడే వారిని గుర్తు చేశారు. స్వరాష్ట్రం సాధించాక సీఎం కేసీఆర్ కాగానే గోదావరి జలాలతో బచ్చన్నపేట గుడి చెరువు నింపడం జరిగిందని గుర్తు చేశారు. కాళేశ్వరం వద్దని బనకచర్లకు. గోదావరి జలాలు తరలించూకపోతున్న ఇక్కడనేతలుపట్టించుకోవడంలేదన్నారు. మన నీళ్లను చంద్రబాబు దోచుకే కెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ ఉన్నప్పటి పదేళ్లలో ఏరోజైనా రైతుల యూరియా కోసం రోడ్ ఎక్కారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు, రైతులకు కష్టాలు మొదలు అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ కల్లూరీ అనిల్ రెడ్డి, చల్ల శ్రీనివాసరెడ్డి, పులిగిల్ల పూర్ణచందర్, ఇమ్మడి జితేందర్ రెడ్డి , కొండి వెంకటరెడ్డి, దూడల కనకయ్య గౌడ్, ఎండి ఫిరోజ్, మూషిని రాజు, కంసానీ మహేందర్ రెడ్డి, వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి ,గంధమల నరేందర్, షబ్బీర్ ,జావేద్, తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## ఆంధ్ర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

# పుట్టినరోజు వేడుకలు

మన సాక్షి గొంతుక /మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్ మల్యాల మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సి.యం. కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జన సైనికులతో కలిసి కేక్ కట్ చేసిన ఆయన అభిమానులు ఈ కార్యక్రమంలో ఆగంతపు నవతేజ్, ఆగంతపు నరేష్ (చిన్ను),మల్యాల నాగరాజు, మల్యాల మనోజ్, బొల్లారపు నరేష్, దూడం శ్రీనాథ్, ముష్కం శ్రీను, అఖిలేష్,బావు రాకేష్,సాయి,సుమంత్,నితిన్,మధు,జున్ను మనోజ్, ఆగంతపు అనిల్, కెంద విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మీడియాలో పోస్ట్ చేసిన వ్యక్తిపై ఫిర్యాదు



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు ముస్తాబాద్ మండల పోలీస్ స్టేషన్లో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి గంభీరావుపేట మండలానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి %ం/శీ%నర్సింహారెడ్డి పై ఫిర్యాదు చేయడం జరిగింది. మన తెలంగాణ రాష్ట్ర శ్రీ గౌరవ సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వాక్యాలు చేసి, దుర్భాషలాడీ, ఇరు వర్గ మధ్య రెచ్చగొట్టే వాక్యాలు మాట్లాడి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వ్యక్తి పై పిర్యాదు చేశారుప్రజలతో మమేకమై ప్రజా పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడితే చట్ట పరమైన చర్యలు తప్పవు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# పోచన్నపేట ను అభివృద్ధి చేస్తా..



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో ఎమ్మెల్యే స్వాగత ర్యాలీలో జన ప్రభంజనం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఎలక్షన్ల సమయంలో పోచన్నపేట గ్రామానికి వచ్చినప్పుడు ఎలక్షన్ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించిన మండల బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్, జనరల్ సెక్రెటరీ ఎండి ఫిరోజ్ గారి తల్లి కుర్సిద్ జానీ నీ గుర్తు చేసుకుని వారికి రుణపడి ఉంటానని అన్నారు. పోచన్నపేట గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని, బస్టాండు నిర్మిస్తామని, చెరువులు కుంటలు, గోదావరి నీళ్ళతో నింపుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల నాయకులు బోడిగం చంద్ర రెడ్డి, ఇర్రిరమణారెడ్డి ,గంగం సతీష్ రెడ్డి, చల్ల శ్రీనివాసరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కంసాని మహేందర్ రెడ్డి, గ్రామ యూత్ అధ్యక్షుడు బుడిగ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# జోహార్ వైయస్సార్ జై కాంగ్రెస్

మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని// కార్పొరేషన్ ఏరియా. పేదల పెన్నిధి ప్రియతమ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 21వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల ప్రభాకర్, కార్పొరేషన్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నూరి శంకర్, కార్పొరేషన్ కాంగ్రెస్ మైనార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొని వైయస్సార్ చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది



### మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల

# ఏర్పాటు చేయాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయించాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చిన ఎస్ఎఫ్ఐ మండల కమిటీ అనంతరం బచ్చన్నపేట మండల కార్యదర్శి మురళీకృష్ణ మాట్లాడుతూ బచ్చన్నపేట పేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేక ఉన్నత చదువుల కొరకు విద్యార్థులు జిల్లా సెంటర్ కు వెళ్లి చదువుకుంటున్నారు సమయానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించుకోవడం సిగ్గుచేటు అన్నారు తెలంగాణ రాష్ట్రంలో గత ఆరు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు స్కాలర్షిప్లు రాక రాష్ట్రంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలు పుట్టగొడుగుల్లో పుట్టుకొస్తున్నాయన్నారు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసేంతవరకు ఎస్ఎఫ్ఐ ఉద్యమాన్ని ముందుకు సాగిస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అరవింద్, అఖిల్ ,శ్రీధర్ ,కమల్, రాకేష్, అరవింద్ ,సతీష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## మల్యాల మండల వార్డుల ఓటర్ల తుది జాబితా విడుదల చేసిన ఎంపిడిఓ

మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్ మల్యాల మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో మంగళ వారం 19 గ్రామ పంచాయితీల వార్డుల వారీగా తుది ఓటర్ జాబితా ను మల్యాల ఎంపిడివో స్వాతి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మల్యాల మండలంలో 19, గ్రామ పంచాయతిలలో 186 వార్డులుండగా, మొత్తం ఓటర్ల సంఖ్య 40370 ఉండగ,పురుషులు 19150, మహిళలు 21220 గా ఉన్నారని ఆమె తెలిపారు. ఇప్పటికే దీని పైన ముసాయిదా ఓటర్ జాబితా పై మండలం లోని అన్ని రాజకీయ పార్టీల నాయకుల తో గత నెల 30 తేదీన సమావేశం నిర్వహించి,ఓటర్ జాబితా,పోలింగ్ కేంద్రాల పై అభ్యంతరాలు స్వీకరించి తుది జాబితా విడుదల చేశామని ఆమె తెలిపారు.




## 33 వ డివిజన్ లో చెత్త డంప్ యాడ్ లో స్వచ్ఛ కార్యక్రమం

### చేపట్టిన తాజా మాజీ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్.

మన// సాక్షి// గొంతుక //గోదావరిఖని//గోదావరిఖని జరిగిన కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ పరిధి స్థానిక 33 డివిజన్ లో సింగరేణి కార్మిక కుటుంబాలకు సంబంధించిన చిత్త డంప్ యాడ్ సముదాయంలో మురికి దోమలు ఈగలు విపరీతంగా పెరగడంతో సీజన్ వ్యాధులు వ్యాప్తి చెందుతాయని సమస్యను స్థానిక కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ గారి దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే సానుకూలంగా స్పందించి సమస్యను సింగరేణి అధికారులకు తెలియజేసిన వెంటనే వారు స్పందించి వారి సిబ్బందితో ముందస్తు చర్యలో భాగంగా చెత్త చెదారం లేకుండా స్వచ్ఛ కార్యక్రమం చేపట్టడం జరిగింది...ఈ సందర్భంగా తాజా మాజీ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ మాట్లాడుతూ:- డివిజన్ ప్రజా శ్రేయస్సు కోసం వారికి ఇలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండడం కోసం వారి సమస్యను చెత్త చెదారం పేరుకుపోయిందా నేను అదృష్టం తీసుకొచ్చిన వెంటనే రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ అధికారులకు తెలియజేసిన వెంటనే వారి సిబ్బంది పంపించి స్వచ్ఛ కార్యక్రమం చేపట్టిన అనంతరం బ్లీచింగ్ పౌడర్ తో సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమాన్ని సహకరించినటువంటి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ సింగరేణి అధికారులకు వారి సిబ్బందికి సింగరేణి కుటుంబాల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# కాంగ్రెస్ అభివృద్ధి చూపిస్తాం రండి...

## మీ ఇండ్లకు కూడా ఉచిత కరెంటు ఇస్తున్నాం





మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల హామీలో చెప్పిన విధంగా సంక్షేమ పథకాలను అమలు చేసిందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు, మాజీ ఎంపిటిసి ఎండి మసూద్ అన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎంపీటీసీ ఎండి మసూద్ మాట్లాడుతూ వైయస్సార్ మహా నేత అని కొనియాడారు. మండలంలో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలాంటి అభివృద్ధి జరగలేదు అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత కరెంటు, రేషన్ సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, 500 రూపాయల సబ్సిడీ గ్యాస్, ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు, నిరుద్యోగులకు ఉద్యోగం అవకాశాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. మీ ఇండ్లకు కూడా ఉచిత కరెంటును కాంగ్రెస్ ప్రభుత్వమే ఇస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం లో ఇంత అభివృద్ధి జరుగుతుంటే వారికి కండ్లు కనబడటం లేదా అని మీడియా ద్వారా అడిగారు. కాలేశ్వరం ప్రాజెక్టు అవినీతి జరిగిందని కమిషన్ నివేదికనిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐ కి అప్పగించిందని అది గొప్ప నిర్ణయం అని ,దొంగలు ఎవరన్నది బయట పడుతుందని హెచ్చరించారు. రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ నాయకులకు గట్టి గుణపాఠం నేర్పుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్ , మండల సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, ఆముదల మల్లారెడ్డి, జిల్లా సందీప్, బాలకిషన్ గౌడ్, మాసాపేట రవీందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఘనపురం, నాగేష్ ఐలయ్య, సిద్ధి రాములు, గుట్ట డైరెక్టర్లు సూత్రపు రామకృష్ణ,నిమ్మ కరుణాకర్ రెడ్డి, పెనువెల్లి వెంకన్న, కాశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చెరుకూరి శ్రీనివాస్, పర్వతం యాదగిరి, చింతల కర్ణాకర్, వద్ది ఎల్లయ్య, అంబాల ఆగయ్యగౌడ్, కోక్కలకొండ బాబు, అవధూత శ్రీనివాస్ ,కొండా హరికృష్ణ, నీల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వికాస్ రాజ్ (ఐఏఎస్)కు వినతి పత్రం అందజేత



మేడిపల్లి /మన సాక్షి గొంతుక రవాణా శాఖలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డ్రైవింగ్ లైసెన్స్ సారధి పోర్టల్ వాహనదారులకు శాపంగా మారింది. వాహన సేవలు అందించడంలో సాంకేతిక సమస్యలను అధికారులు పట్టించుకోవడం లేదు. ఫలితంగా వాహనదారులు సారధి పోర్టల్ సమస్యలపై తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. వాహన పోర్టల్ ప్రారంభం నుంచే సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. కనీసం స్లాట్ బుక్ చేసుకోవాలన్న కుదరడం లేదు. సారధిలో వాహనదారులు స్లాట్ బుక్ చేయడం తీవ్ర ఇబ్బందులు గురవడంతో ఇంటర్నెట్ సెంటర్ల పై ఆధారపడడంతో ఇంటర్నెట్ సెంటర్లలో 200 నుంచి 300 రూపాయలు వసూలు చేస్తున్నారు. వాహనదారుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని డ్రైవింగ్ స్కూల్ జేఏసీ చైర్మన్ ఎప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వికాస్ రాజ్ (ఐఏఎస్)కు సాంకేతిక సమస్యలపై వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సానుకూలంగా స్పందిస్తూ సారధి పోర్టల్ లో ఉన్నటువంటి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జనరల్ సెక్రెటరీ సామ శ్రీకాంత్ రెడ్డి, జేఏసీ ట్రెజరర్ కొండకింద సురేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వీరస్వామి



మనస్సాక్షి గొంతుక ప్రతినిధి ఏడుకొండలు మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ ఏరియాలో ఫ్రెండ్లీ యూత్ క్లబ్ కమిటీ వారు ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పదహారో వార్షికోత్సవంలో భాగంగా అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వీరస్వామి హాజరు కావడం జరిగింది ఆయన మాట్లాడుతూ కమిటీ కి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది నిమర్జనం రోజు ఎలాంటి అవాంతర సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో భయభక్తులతో నిమర్జనం చేసుకోవాలని చెప్పడం కూడా జరిగింది . ఈ అన్నదానం కార్యక్రమం చేయడం చాలా సంతోషకరంగా ఉంది దీని తో పాటు స్కూలుకు వెళ్లే పిల్లల కు ఏమైనా పుస్తకాలే గానీ పెన్సిలే గాని అదేవిధంగా అనాథలుగా రోడ్డు పక్కన ఉన్నవారికి వృద్యాపంలో ఉన్న వారికి కొన్ని దుప్పట్లు గాని ఆహారం కానీ సాయం చేస్తే బాగుండు అని చెప్పడం జరిగింది కమిటీ వారు ఖచ్చితంగా చేస్తారని ఆశిస్తున్నాను అని మాట్లాడడం జరిగింది అదేవిధంగా తనను ఆహ్వానించిన ఆ కమిటీ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశాడు అదేవిధంగా కమిటీ వారు మాట్లాడుతూ ఆయన చేసినటువంటి ఆ సూచనలు సలహాలను మేము కచ్చితంగా పాటిస్తామని ఆయన ఈ కార్యక్రమానికి రావడం చాలా సంతోషకరంగా ఉందని కమిటీ సభ్యులు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో కమిటీ సభ్యులు అదేవిధంగా భక్తులు పాల్గొన్నారు

## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు




తిరుమలాయపాలెం సెప్టెంబర్ 2 (మన సాక్షి గొంతుక )మహెూన్నత వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను తిరుమలాయపాలెం మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్ నాయకత్వంలో కాంగ్రెస్ మండల నాయకులు ఉన్నం రాజశేఖర్ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మృతి చెందటం నేటికీ 16 సంవత్సరాలు కావస్తుందని ఆయన ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో నిరుపేదలకు ఆరోగ్యశ్రీ రైతులకు ఉచిత విద్యుత్ మహిళలకు అభయ హస్తం రైతులకు రుణమాఫీ లాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత ఆయన ఒక్కడికే దక్కుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు ఉన్నం రాజశేఖర్ పత్తి నాగేశ్వరరావు పాలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గుగులోత్ మోహన్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మోహన్ షేక్ మదార్ డీలర్ సైదా కిరణ్ నాగులు తదిదరులు పాల్గొన్నారు

# మాజీ ముఖ్యమంత్రి
# వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి






మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):వర్ధన్నపేట నియోజకవర్గం శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు కాజీపేట మండలం మడికొండ కాంగ్రెస్ పార్టీ 64వ డివిజన్ అధ్యక్షులు కుర్ల మోహన్ ఆధ్వర్యంలో మరియు 46వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని నిర్వహించి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించినారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు మరియు కాంటెస్ట్ కార్పొరేటర్స్ వస్కుల శంకర్,బైరి లింగమూర్తి,ఓ బి సి వైస్ చైర్మన్ నార్లగిరి కుమారస్వామి,దువ్వ విజయ్,బిల్లా రవీందర్,మెట్టుగుట్ట రామాలయం చైర్మన్ పల్లపు అర్జున్,గుర్రం అమర్నాథ్,కొత్త కృష్ణారెడ్డి,కంచనపల్లి వెంకటయ్య,పెనుకుల వినయ్,జిట్ట చంటి,నర్రా భాను,కళ్లెపు నరసయ్య,ముంజ రమేష్,భోగి మహేష్,నీలం వేణు,లక్ష్మీనారాయణ,వేణు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మహానేతకు వర్ధంతి నివాళి

వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకూబ్

మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):ఎంతటి మహానేత కాకపోతే ఆయన మరణ వార్త విని కొన్ని గుండెలు ఆగుతాయి.ఆయన తిరిగిరాని లోకానికి పోయి నేటికి 12సంవత్సరాలు పూర్తి అయినా ఆయనను గుర్తుచేసుకుని తడవని హృదయం అంటూ ఉండదు.పేదల పాలిట పెద్దన్నపాత్ర పోషించాడు..నేటికీ ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పతకాలు బీదల ఆకలిని తీరుస్తున్నాయి.పాదయాత్రతో రైతుల కష్టాలు చూసి చలించిపోయి రాత్రిపూటే వ్యవసాయానికి కరెంట్ ఇవ్వడం వలని కరెంట్ షాక్ తో రైతులు చనిపోవడం జరిగేది.ఆయన అధికారంలోకి రాగానే పగలు 7గంటలు ఉచితంగా కరెంట్ ఇచ్చి రైతులను ఆదుకున్నాడు.కలనైనా కార్పోరేట్ హాస్పటల్ చూడలేని బీదలకు ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి ఖరీదైన వైద్యం అందేలా చేసిన గొప్పనేత.పండుటాకులకు పింక్షన్ ఇచ్చి వారి ఆకలినీ అవసరాలను తీర్చి ఇంటికి పెద్దకొడుకు అయ్యాడు.లక్షలు ఖర్చుచేసే సదుపాయాలు పొందిన బీదలు..పావలా వడ్డీకే మహిళలకు రుణాలు.ఫీజు రీయింబర్స్ అందించి విద్యా ప్రధాత అయ్యాడు.రైతులను పేద,మద్యతరగతి వారిని దృష్టిలో పెట్టుకుని ఇలాంటి సంక్షేమ పతకాలను చాలానే..ప్రవేశపెట్టిన ఆయనను నేటికీ తలుచుకుని కంటతడి పెట్టుకుంటున్న రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు.




# 41వ డివిజన్లో గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ
# కమిషనర్ సుడిగాలి పర్యటన

మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్): వరంగల్ తూర్పు 41 డివిజన్లో గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ పర్యటన చేశారు.సోమవారం గ్రీవెన్స్ సెల్లులో ఫిర్యాదుల మేరకు 41వ డివిజన్లో పలు సమస్యల మీద సందర్శన చేసి అధికారులకు వెంటనే ఆదేశించి అన్ని సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు జవాన్ 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కలకోట్ల యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.




# ఏలువారిగూడెంలో ఘనంగా
# కుంకుమ పూజ.... అన్నదానం


తిరుమలాయపాలెం సెప్టెంబర్ 2 (మన సాక్షి గొంతుక )గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తిరుమలాయపాలెం మండలంలోని ఎలువారిగూడెం గ్రామంలోని కీర్తిశేషులు యల్మా రెడ్డి సత్యనారాయణ రెడ్డి కుమారులు యల్మారెడ్డి జైపాల్ రెడ్డి యల్మారెడ్డి అశోక్ రెడ్డి ఎన్నారై కాంగ్రెస్ కన్వీనర్ యల్మా రెడ్డి నరేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ దేవరం దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజ నిర్వహించారు ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద మంగళవారం గ్రామస్తులు ఘనంగా కుంకుమ పూజను నిర్వహించారు.పూజారి పమ్మి వీరాచారి ఆధ్వర్యంలో నిర్వహించిన సాముహిక పూజల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరంలో నాయకు ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని యల్మారెడ్డి అశోక్ రెడ్డి మాజీ సర్పంచ్ దేవవరం దేవేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మద్దికుంట్ల యమునా రెడ్డి, కంచాల పెద్ద బద్రారెడ్డి, దొంగల ఉపేందర్ రెడ్డి, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన సభ్యులు గుగులోత్ నరసింహ, బహుసింగ్, కుమార్, నరేష్ ,శ్రీకాంత్, ఉపేందర్, ఉత్సవ కమిటీ సభ్యులు రేఖ వినోద్ కుమార్, దిండు గోపి, ఈల పొంగ అశోక్, రాజు, అన్నదాన కార్యక్రమానికి టెంట్ హౌస్ ఏర్పాటుచేసిన పోసూరి శ్రీనివాస్ నర్మదా దంపతులు సహకరించారు,

# మహమ్మదాబాద్ బీజేపీలో అగ్రకులాల ఆధిపత్య
# ఆరోపణలు బీసీ నాయకుల ఆగ్రహం



మన సాక్షి గొంతుక/ మహమ్మదాబాద్(సెప్టెంబర్ 02, ప్రతిదిని):మహమ్మదాబాద్ మండల భారతీయ జనతా పార్టీ (బిజెపి)లో అగ్రకులాల ఆధిపత్యం కొనసాగుతోందని స్థానిక బీసీ ( వెనుకబడిన తరగతుల) నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల అధ్యక్షుడిగా బీసీ వర్గానికి చెందిన ముసా నరసింహ ఉన్నప్పటికీ, పార్టీ కార్యక్రమాలపై రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కొందరు నాయకులు పెత్తనం చెలాయిస్తున్నారనే ఆరోపణలు వెలువడుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల ఇన్‌చార్జి కురువ కృష్ణ బీసీ నాయకులను కించపరిచే వ్యాఖ్యలు చేస్తున్నారని, గతంలో కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అధ్యక్షులను అవమానించే ధోరణి ప్రదర్శించారని నాయకులు విమర్శిస్తున్నారు.ఇటీవల నంచర్ల గేట్ ఎక్స్‌రోడ్ వద్ద ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిధులతో బోర్లు మంజూరు చేసిన సందర్భంలో ముసా నరసింహకు సమాచారం ఇవ్వకుండా రెడ్డి వర్గ నాయకులు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవడం బీసీ వర్గంలో అసంతృప్తిని పెంచింది. ఈ చర్యలు బీసీలను విస్మరిస్తున్నాయని నాయకులు ఆరోపిస్తున్నారు.లిపరిగి నియోజకవర్గంలో రెడ్డి వర్గం బీసీ రాజకీయాలులిపరిగి నియోజకవర్గంలో కూడా రెడ్డి మరియు బీసీ వర్గాల మధ్య రాజకీయ ఉద్రిక్తత స్పష్టంగా కనిపిస్తోంది. పూడూరు మండలానికి చెందిన ఒక రెడ్డి నాయకుడు గ్రూప్ రాజకీయాలు చేస్తూ కులం కార్డు ఆడుతున్నారని బీసీ నాయకులు ఆరోపిస్తున్నారు. గతంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి వికారాబాద్ జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా “నాకు కార్యకర్తలు అవసరం లేదు, శ్రీధర్ రెడ్డి చాలు” అన్న వ్యాఖ్యలు వివాదాస్పదం కాగా, రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జికి ఫుట్‌బాల్ గిఫ్ట్ ఇచ్చిన ఘటన, జిల్లా అధ్యక్షులతో విభేదాలు వంటివి కూడా చర్చనీయాంశమయ్యాయి.వర్గానికి చెందిన మారుతీ కిరణ్ పరిగి నియోజకవర్గం నుండి పోటీ చేసినప్పటికీ, కొండా విశ్వేశ్వర్ రెడ్డి కనీసం పలకరించలేదని ఆరోపణలు ఉన్నాయి. దీంతో పరిగి నియోజకవర్గం రెడ్డి మరియు బీసీ రాజకీయాల దిశగా సాగుతోందని స్థానికులు విశ్లేషిస్తున్నారు.లిముసా నరసింహ స్పందనలిమండల బీజేపీ అధ్యక్షుడు ముసా నరసింహ మాట్లాడుతూ, “పార్టీలో అన్ని వర్గాలకూ సమాన గౌరవం ఇవ్వాలి. అగ్రకులాల ఆధిపత్యం కారణంగా బీసీ నాయకులు, కార్యకర్తలు నిరుత్సాహానికి గురవుతున్నారు. పార్టీ ఐక్యతకు బీసీలకు తగిన గౌరవం ఇవ్వడం అత్యవసరం” అని అన్నారు.లిపరిణామాలు మరియు విశ్లేషణలిఈ ఆరోపణలు మహమ్మదాబాద్ మండల బీజేపీలో అంతర్గత విభేదాలను బహిర్గతం చేస్తున్నాయి. బీసీ నాయకులు తమ గళాన్ని పార్టీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ పరిణామాలపై బీజేపీ అధిష్టానం ఎలా స్పందిస్తుందనేది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.సందర్భం మరియు జాతీయ రాజకీయ చిత్రంభారతీయ రాజకీయాల్లో కుల రాజకీయాలు కీలక పాత్ర పోషిస్తాయని, బీజేపీ వంటి జాతీయ పార్టీలు కూడా కుల సమీకరణాలను పరిగణనలోకి తీసుకుంటాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. బీజేపీ తన హిందుత్వ ఎజెండాతో కుల గుర్తింపులను తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, స్థానిక స్థాయిలో కుల రాజకీయాలు ఇప్పటికీ బలంగా ఉన్నాయి. లిసిఫార్సులిఈ సమస్యను పరిష్కరించేందుకు బీజేపీ అధిష్టానం బీసీ నాయకుల ఆందోళనలను పరిగణనలోకి తీసుకోవాలి. అంతర్గత విభేదాలు పార్టీ ఐక్యతపై ప్రభావం చూపే అవకాశం ఉంది, ముఖ్యంగా రాబోయే ఎన్నికల సమయంలో. పార్టీ అధిష్టానం సమగ్ర విచారణ జరిపి, అన్ని వర్గాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా ఈ సమస్యను సమర్థవంతంగా పరిష్కరించాలి

# బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధాజ్ఞలు కోనసాగింపు
# అనుమతి లేని డ్రోన్. డిజే సౌండ్స్ పై చర్యలు




మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని//రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలుపోలీస్.కమీషనర్ అంబర్ కిషోర్ ఝుచట్టం రామగుండం కమిషనరేట్: సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేదాజ్ఞలను పొడిగి స్తున్నామని రామగుండం పోలీస్ కమి షనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకట నలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పా ల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నా మని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంతో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ ని షేధాజ్ఞలు 01092025 నుండి 01102025 వరకుకొన సాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతీయ న్యాయ సంహిత) బిఎన్ఎస్ 223. హైదరా బాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపర మైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు. ‘డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు” రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించామని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులుజారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు. విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతోకూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్ప నిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నా యని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01092025 ?? 01102025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం ఈ కాల పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతీయ న్యాయ సంహిత) బిఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధా జ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసు కుంటామని సిపి హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు”రామ గుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7(1), 2016. యాక్ట్, 22 (1) (ఏ) నుండి (ఎఫ్) 22 (2) (ఏ) అండ్ (బి), అండ్ 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నెంబర్ %×శ% ఫాసి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 01.09 2025 6:00 01 10 2025 ?? 6 గంటల వరకు అమలులో వుంటుంది. అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటన లో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు.

# వినాయక దర్శనం అనంతరం
# అన్నదానంలో సిపిఐ నేతలు



శంషాబాద్, సెప్టెంబర్ 3 (మన సాక్షి గొంతుక):శంషాబాద్ మండల పరిధిలోని ప్రకాష్‌నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో సోమవారం సిపిఐ రాష్ట్ర నాయకుడు పర్వతాలు, కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ రేఖగణేష్ గుప్తతో పాటు పలువురు నాయకులు ప్రత్యేక దర్శనం చేసుకున్నారు.వినాయకునికి పూజలు చేసిన అనంతరం వారు భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు స్వయంగా అన్నం వడ్డించారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర నాయకుడు పర్వతాలు మాట్లాడుతూ, “వినాయక నవరాత్రులు భక్తి, ఐక్యతకు ప్రతీక. అందరూ శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలి” అన్నారు.కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ రేఖ, గణేష్ గుప్త మాట్లాడుతూ, “వినాయక ఉత్సవాలు సామాజిక సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయి. యువత సత్సంకల్పాలతో ముందుకు రావాలి” అని కోరారు.కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు రాచమల్ల యాదగిరి, భవాని నిర్మాణ కార్మికుల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అన్నెపు ప్రభు,మండల కార్యదర్శి నర్రగిరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అష్టకష్టాలు పడుతున్న
# 104 ఉద్యోగులు



మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న 104 ఉద్యోగులకు ఐదు నెలలు గడుస్తున్న జీతాలు లేవు.104 ఉద్యోగులు అష్టకష్టాలు పడుతున్నారని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ (ఏఐటియుసి అనుబంధం)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఆవేదన వ్యక్తం చేశారు.2025 ఏప్రిల్,మే,జూన్,జూలై,ఆగస్టు నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కాంట్రాక్టు విధానం లో నియామకమైన అన్ని క్యాడర్స్ ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలని కోరారు. లేనిపక్షంలో రానున్న 20 రోజుల్లో 104 ఉద్యోగులు అన్ని క్యాడర్స్ ఉద్యోగులతో కలిసి హైదరాబాద్ ధర్నాకు పిలుపునిస్తామని హెచ్చరించారు.



కొత్తవాడలో
సుమంగళి,మంగళ
గౌరీ,కుంకుమ,మహిళల


## సౌభాగ్యం పూజలు జరిపించారు



## నేర రహిత సమజ నిర్మాణంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం.!

రంగారెడ్డి,సెప్టెంబర్ 02(మన సాక్షి గొంతుక)నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకంగా పని చేస్తాయని, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని,నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని, వీటి ఏర్పాటుతో నేరాలను కట్టడి చేయొచ్చని శంషాబాద్ అడిషనల్ డీసీపీ పూర్ణచందర్ అన్నారు.మంగళవారం తలకొండ పల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్లోని 30 సీసీ కెమెరాలు గట్టు ఇప్పలపల్లి గ్రామంలో 16 సీసీ కెమెరాలు దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోస్తవానికి ముఖ్య అతిధిగా పోలీస్ శాఖ నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల వ్యవస్థను శంషాబాద్ అడిషనల్ డీసీపీ పూర్ణచందర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా శంషాబాద్ అడిషనల్ డీసీపీ పూర్ణచందర్ మాట్లాడుతూ,,,ప్రజల శాంతియుత జీవనానికి పోలీసు శాఖ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు.భవిష్యత్తులో మరిన్ని సాంకేతిక వనరులు సమకూర్చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని తెలిపారు.ప్రజల సురక్షిత జీవనానికి పోలీస్ శాఖ చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు.సీసీ కెమెరాలు భద్రతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.ఈ కెమెరాలు నేరాలపై పర్యవేక్షణకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.ప్రజల భద్రతకు ఇది ఒక నూతన అడుగు లాంటిదన్నారు.ప్రస్తుతం మహిళలపై నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో సీసీ కెమెరాలు మహిళల రక్షణకు ఒక శక్తివంతమైన ఆయుధంలా పనిచేస్తాయని తెలిపారు.ట్రాఫిక్ జాం,రోడ్డుప్రమాదాలను తగ్గించడంలో కూడా ఈ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయి.కెమెరాలు ఉండటంతో నేరస్తుల్లో భయం, ప్రజల్లో భద్రత పట్ల భరోసా పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఇప్పటి వరకు సీసీ కెమెరాల ఏర్పాటులో ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఈ సందర్భంగా శంషాబాద్ అడిషనల్ డీసీపీ పూర్ణచందర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ,ఆమనగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జానకిరామ్ రెడ్డి, తలకొండపల్లి ఎస్ఐ లు శ్రీకాంత్, శేఖర్, మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య, సీసీ కెమెరాల కానిస్టేబుల్ బి జాషువా మరియు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## కనుమరుగవుతున్న ఎస్సారెస్పీ కాలువలు......



తిరుమలాయపాలెం ఆగస్టు 2(మన సాక్షి గొంతుక)తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా ఖమ్మం రూరల్ తిరుమలాయపాలెం మండలానికి సరిహద్దు గ్రామాలలో ఎస్సారెస్పీ కాలువలను సైతం తమ భూములలో కలుపుకొని కాలువలు లేకుండా చేస్తున్న పలువురు రైతులు. ఎస్సారెస్పీ కాలువలో చెట్లు పిచ్చి మొక్కలు బాగా పెరగడంతో ఈ కాలువల ద్వారా రైతందానికి నీళ్లు అందటం లేదన్న నేపంతో తిరుమలాయపాలెం పిండిప్రోలు కొక్కిరేణి ఖమ్మం రూరల్ మండలం సీతారాంపురం గ్రామాలు తిరుమలాయపాలెం మండలం సరిహద్దు గ్రామాలు లో రైతులకు ఉపయోగపడే కాలువలలో చెట్లు దిట్టంగా పెరిగి నీరు ప్రవహించకుండా అడ్డంగా ఉన్నాయి .ఇదే అదును చూసుకొని రైతులు ఎట్లాగో కాలవల్ల నీళ్లు పారటం లేదని ఆ భూమిని కాలువలు పూడ్చేసి ఆ భూమిని తమ భూమిలో కలుపుకున్న వైనం దర్శనమిస్తుంది గత ప్రభుత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతులకు ఉపయోగకరంగా ఉండాలని తపనతో ఆనాటి ప్రభుత్వాలు ఎస్సారెస్పీ నీళ్లను ఇప్పుడు అదే కాలువల ద్వారా పాలేరు రిజర్వాయర్ లిఫ్ట్ ఇరిగేషన్ భక్త రామదాసు ద్వారా నీటిని రైతులకు పంట కాలువల ద్వారా అందిస్తుంది. కానీ ఆ కాలువలలో ఇప్పుడు ప్రస్తుతం మీరు ప్రవహించే పరిస్థితి లేదు . పిచ్చి మొక్కలు తట్టమైన చెట్లతో కాలువలు దర్శనమిస్తున్నాయి ఇదే అదనగా చూసుకొని రైతులు ఆ కాలువలను సైతం అక్రమించుకొని తమ భూములలో కలుపుకొని కాలువలు లేకుండా చేస్తున్నారు. ఇదంతా చోద్యం చేస్తున్న ఎస్సారెస్పీ ఇరిగేషన్ అధికారులు ఆ వైపు కన్నెత్తి చూసేది లేదు కాలువల పరిస్థితిలో పట్టించుకునే పరిస్థితి అంతకన్నా లేదు . అసలు తిరుమలయపాలెం మండలంలో ఇరిగేషన్ అధికారులు ఉన్నారా లేరా ఉంటే కాలువల పరిస్థితి ఇలా ఎందుకు తయారవుతుంది. ఏకంగా ఒక రైతు కాలువకు గండిపెట్టి చింతపల్లి పరిధిలో కాలవలో ముందుకు పోకుండా భూమిని ఆక్రమించి కాలువ భూమిని ఆక్రమించుకున్నాడు ఇంత జరిగినా గాని తిరుమలయపాలెం ఇరిగేషన్ అధికారులు ఎస్సారెస్పీ అధికారులు కానీ ఆ వైపు కన్నెత్తి చూడటం లేదు వర్షపు నీరుతో కాలువల ద్వారా పోవాల్సిన నీరు పోకుండా పక్కన రైతుల పొలాలలో చేరి పంటలను నష్టానికి గురిచేస్తుంది . కాలువ భూమిని ఆక్రమించుకున్న రైతులు మందలిచ్చే పరిస్థితి లేదు. ప్రభుత్వ అధికారులను అడిగే పరిస్థితి అంతకన్నా లేదు . ఈ పరిస్థితిపై ప్రభుత్వ అధికారులు ఇరిగేషన్ అధికారులు స్పందించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది ఇరిగేషన్ అధికారులు స్పందించకపోతే ఉన్న కాలువలకు కూడా రైతులు పెసరపెట్టే పరిస్థితి ఉన్నది . ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి కాలువలను ఆక్రమించిన రైతులపై చర్యలు తీసుకోవాలని కాలవలలో పెరిగిన దట్టమైన చెట్లను పిచ్చి మొక్కలను తొలగించే ప్రయత్నం చేయాలని ఇప్పుడు వర్షాలు పడుతున్నాయి కాబట్టి రైతులకు నీరు అవసరం లేకుండా చూ కానీ మరో రెండు నెలలు పోతే రైతులకు ఈ కాలువల ద్వారా నీరు చాలా అవసరం ఉంటుంది దానిని దృష్టిలో పెట్టుకొని అయినా ఇరిగేషన్ అధికారులు కాలువలకు మరమ్మతులు చేపించి రైతులను ఆదుకోవాలని ఆయా గ్రామాల రైతులు కోరుచున్నారు.



## పెనాల్టీలు లేకుండా లైసెన్సులు జారీ చేయాలి




మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగీ నాగేందర్):తెలంగాణ ఆటో ట్రాలీ యూనియన్ కార్మికుల పక్షాన ఏఐసిటియు వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎండీ మహబూబ్ పాషా అధ్యక్షతన తాటికాయల రత్నం నాయకత్వాన ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వరంగల్ ఆర్టీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ ధర్నా కార్యక్రమంలోఏ ఐ సి టి యు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి జిల్లా అధ్యక్షులు సుంచు జగదీశ్వర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ...ఆటో కార్మికులకు మధ్య దళారుల ప్రమేయం లేకుండా నేరుగా ఆటో కార్మికులకు ప్రభుత్వ చాలన్ల ప్రకారం ప్రకారం లైసెన్సులు జారీ చేయాలి అలాగే లైసెన్సు రెన్యువల్ చేసుకొని కార్మికులకు ఎలాంటి ఫైన్లు వేయ కుండా లైసెన్సులు రెన్యువల్ చేయాలి.అధికారులను డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫ్రీ బస్సుల మూలంగా ఆటో కార్మికుల జీవనోపాధి కోల్పోయి వారి కుటుంబాలు పోషించుకోలేక దుర్భరమైన జీవితాలు గడిస్తున్నారాని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల బాధలను అర్థం చేసుకొని వారికి సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్ సౌకర్యములు ప్రమాద బీమా సౌకర్యములు కల్పించాలని ఆటోలను ఉచితంగా ఆటో లేని కార్మికునికి అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రవాణా రంగాన్ని కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేయడం కోసం బిజెపి ప్రభుత్వం ప్రయత్నం కొనసాగుతుందని అన్నారు ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును వర్తింపజేయాలని తక్షణమే నాలుగు లేబర్ కోడ్స్ ఎత్తివేయాలని మహాలక్ష్మి స్కీం ద్వారా నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు నెలకు 4500 రూపాయలు పెన్షన్ సౌకర్యాలని ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షల రూపాయలు కల్పించాలని ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యాలు కూడా రవాణా కార్మికులకు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నానంతరం మోటార్ ట్రాన్స్పోర్ట్ వెహికల్ ఇన్స్పెక్టర్ శోభన్ బాబు ఆర్టీవో ఇన్చార్జి జైపాల్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్కే దస్తగిరి,ఎంఏ సలాం ఎన్ రాజు,ఎండి వహీద్,మాలి ప్రభాకర్,ఎండి వాజిద్,ఎండి ఖలీల్,ఎంఏహమీద్,ఎస్ శీను,కనక స్వామి,ఎస్.డి బాబా,ఎండి రహమతుల్లా,చిరంజీవి,భాస్కర్,చందు,లక్ష్మణ్,ఎండి జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.



## వినాయక విగ్రహానికి.. ప్రత్యేక బహుమతి, 360 గద్వాల అఫీషియల్ వారి బహుమతి,

మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 విజయభాస్కర్ జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామంలో వినాయక విగ్రహానికి ప్రత్యేకంగా 360 గద్వాల అఫీషియల్ వారు మా వినాయక విగ్రహానికి బహుమతి అందజేయడం సంతోషక రమని వినాయక భక్తులు, గ్రామ పెద్దలు అన్నారు. ఇంకా ఇటువంటి బహుమ తులు ప్రతి సంవత్సరం వినాయక పండుగలకు ఇంకా ఎన్నో బహుమతులు రావాలని ఆ వినాయక దీవెనలు అందరికీ ఎల్లవేళలా అందాలని భక్తు లుఅ న్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాజీ సర్పంచ్ అశోక్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ రాంగోపాల్, కొత్త కొత్త రామకృష్ణ, బుగ్గమ్మ రామకృష్ణ, గంగోత్రి రవికుమార్, కే మురళీకృష్ణ, గంటిల రామ్ గోపాల్, దామోదర్ హరి, మాజీ డీలర్ కృష్ణయ్య, బంట్రోతు రామకృష్ణ, పేగుల రాము, బాబులు ఈ పూజా అలాగే బహుకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## జువ్వాడి భవన్ లో రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

మన సాక్షి గొంతుక కోరుట్ల సెప్టెంబర్ 02: కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ మెట్పల్లి పట్టణంలో గల జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్ లలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు ఆధ్వర్యంలో పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నేతలు నిర్వహించారు ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ మహానేత పేదల పెన్నిధి పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి,పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం కల అనుకుంటే ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి వారి కలను నిజం చేశారన్నారు. ఉన్నత పదవులు కొనలేమని భావించిన సరస్వతి పుత్రులకు ఫీజు రీయంబర్స్మెంట్ వరం కల్పించిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డికే దక్కుతుందన్నారు. నిరుపేద ముస్లిం యువతకు విద్య ఉద్యోగ అవకాశాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు ఆయన తీసుకున్న విప్లవాత్మక నిర్ణయం పండు టాకులకు పింఛను ఇచ్చి వారి ఆకలి తీర్చారనీ,దేశానికి వెన్నుముక వ్యవసాయమేనని బలంగా విశ్వసించి సాగునీటి ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతూ జల యజ్ఞం ఆరంభించారనీ,ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు అండగా నిలిచారనీ, రైతు రుణాలు మాఫీ చేసి లక్షల రైతుల కుటుంబాల్లో వెలుగులు నింపారనీ, పాదయాత్ర అనంతరం జరిగిన ఎన్నికల్లో విజయం సాధించి 2004 మే నెలలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వైయస్ రాజశేఖర్ రెడ్డి రెండు రూపాయలకే కిలో బియ్యం రైతులకు ఉచిత విద్యుత్ 18 అంబులెన్స్ సర్వీస్ ట్రిబుల్ ఐటీ ల ఏర్పాటు సహా ఎన్నో ప్రజా ప్రయోజన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి కోరుట్ల పట్టణంలో గల శ్రీ వెంకటేశ్వర దేవాలయ అధ్యక్షులు ఎతిరాజం నర్సయ్య ధర్మకర్తలు నేతి శ్రీనివాస్ కటకం దివాకర్ నాయకులు లక్ష్మణ్ తుమ్మనపల్లి రాంప్రసాద్ యామరాజయ్య నాయిని సురేష్ పాడెపు రమణ మాధవరెడ్డి ముఖీమ్ షకీల్ జాకీర్ బుర్ర మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## బత్తాయి తోటలను సందర్శించిన రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కొందండ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం నిడమనూరు మండలం గుంటుపల్లి గ్రామం ఎర్రబెల్లి గ్రామంలో బత్తాయి రైతుల మార్కెటింగ్ వ్యవస్థ తగ్గుముఖం పట్టడంతో బత్తాయి తోటల ఎరువుల విషయంలో రైతులకు దిశానిర్దేశం ఇవ్వడానికి రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, బత్తాయి తోటల నీ సందర్శించారు సభ్యులు చెవిటి వెంకన్న భూమి సునీల్,భవాని రెడ్డి, కేఎల్ఎన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం,తాసిల్దార్ జంగాల కృష్ణయ్య,రాష్ట్ర యువ నాయకులు వల్లబు రెడ్డ,మాజీ సర్పంచ్ విజయ్, నూకల వెంకట రెడ్డి, మట్టా రెడ్డి,రూపని కృష్ణయ్య మహమ్మద్ జానీ పాషా సిరిషాల్ల యాదగిరి అయితే గోని మధు చర్క శ్రీను మెరుగు శ్రీను గవర్నమెంట్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.




## గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

సెప్టెంబర్ 2 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల కేంద్రంలో ఎంపీడీవో రాములు నాయక్ కు గ్రామ పంచాయితీ సిబ్బంది తమ డిమాండ్లను తెలియజేస్తూ మెమొరండం అందజేశారు,ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది మాట్లాడుతూ 12,0790 గ్రామపంచాయతీలో సుమారు 60 వేల మంది పనిచేస్తున్నారు,మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేస్తూ జీవో నెంబర్ 51 ని సవరించి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి,ముఖ్యమైన డిమాండ్స్ పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలి,పంచాయతీ సిబ్బందిని కూడా రెండవ పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలి,పాత కేటగిరిలనే కొనసాగించాలి, కారోబార్,బిల్ కలెక్టర్ ను సహాయ కార్యదర్శిగా నియమించాలి,అర్హులైన వారందరికీ ప్రమోషన్స్ కల్పించాలి,పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత రిటైర్మెంట్ బెనిఫిట్ లు 5 లక్షల ఇన్సూరెన్స్ ఈ ఎఫ్ ఐ పి ఎఫ్ సౌకర్యం కల్పించాలి, పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి,ఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేరు నమోదు చేయాలి,వేతనాలు చెల్లించాలి,పంచాయతీ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇల్లు,స్థలాలు కేటాయించాలి, కార్మికుడు చనిపోతే వారి ప్లేస్ లో వాళ్ల కుటుంబానికి ఉద్యోగ అవకాశం ఇవ్వాలి,దహన సంస్కారాలు 10 నుంచి 20,000 పెంచాలి,పని చేసే గ్రామంలో ప్రమాదాలు జరిగితే 20 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలి,తెలంగాణ ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలి,ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నోముల స్వామి, అధ్యక్షులు ఇంద్రవెల్లి జ్ఞానేశ్వర్,పోలేపాక నరసింహ, రాగడ శీను,కలవల లక్ష్మమ్మ, మహిపాల్,లక్ష్మి,సంధ్య,లలిత సైదులు తదితరులు పాల్గొన్నారు,



## బిఆర్ఎస్ నేతలపై సిబిఐ విచారణ ఆపాలి

హైవే పై భారీ ర్యాలీ, ధర్నా

-ముఖ్య అతిథులుగా భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్, జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:బిఆర్ఎస్ నేతలపై సిబిఐ విచారణ ఆపాలంటూ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటీ) ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి నాగార్జున సాగర్ హైవే పై భారీ ర్యాలీ తో బయలుదేరి అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జి క్యామ మల్లేష్, రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ నేతలపై సిబిఐ విచారణ తక్షణమే ఆపాలంటూ మండిపడ్డారు. అదేవిధంగా సిబిఐ అంటే (సి)కాంగ్రెస్, (బి) బిజెపి, (ఐ) అంటే ఇన్వెట్టిగెషన్ అంటూ దుయ్యబట్టారు. అనంతరం బిఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. దింతో సాగర్ రహదారి భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయం మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి, రాష్ట్ర నాయకులు బూడిద రాం రెడ్డి, బిందు రంగారెడ్డి, , మాజీ ఎంపీపీ కృపేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ కంబాలపల్లి భరత్ కుమార్, జెర్కోని రాజు,వివిధ మండల అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మన సాక్షి
గొంతుక
బుధవారం3 సెప్టెంబర్2025

# అభిమానం చాటుకున్న గంధ మల్ల నరేందర్



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం ఆరోగ్య ప్రదాత, విద్యాదాత జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రమాదమశాత్తు గాయమై కోలుకున్న తర్వాత మొదటిసారి జనగామ నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రంలో వారికి ఏ ఆపద రాకుండా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జనగామ నియోజకవర్గ ప్రజలకు అండదండగా ఉండి ప్రజలకు మరింత సేవ చేయాలని ఎమ్మెల్యే కి ఎలాంటి ఆపద రాకుండా ఉండాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి కి స్వాగతం తెలియజేస్తూ వారికి గుమ్మడికాయతో దిష్టి నీ పట్టణ అధ్యక్షుడు గంధ మల్ల నరేందర్ తీయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఇప్పటినుండి ఎమ్మెల్యేకు ఎలాంటి ఆటంకం జరగకుండా వారు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని గుమ్మడికాయతో దిష్టి తీయడం జరిగిందని, రానున్న ఎన్నికల్లో బచ్చన్నపేట మండలంలో విజయ డంక మోగిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి,నరేడ్ల బాల్ రెడ్డి, కల్లూరి అనిల్ రెడ్డి, వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, కానుకంటి బాల చందర్, బోడిగం గోవర్ధన్ రెడ్డి, బొమ్మెన సందీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో బీఆర్ఎస్ నాయకుల నిరసన..



మన సాక్షి గొంతుక కోరుట్ల సెప్టెంబర్ 02: అపర భగీరథుడు కేసీఆర్ పై అక్రమ కేసులు పెట్టి, బీడు భూములను తడిపిన తెలంగాణ వర ప్రదాయిని కాళేశ్వరాన్ని విఫలయత్నంగా చూపించి..గోదావరి జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ చేస్తున్న కుట్రలకు నిరసనగా..జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు , కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ల ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణ మరియు మండల నాయకుల ఆధ్వర్యంలో కోరుట్ల బస్టాండ్ వద్ద రోడ్డుమీద నిరశన తెలిపారు.. ఈ సంధర్బంగా తెలంగాణ రాష్ట్రంలో నలుమూలలకు నీళ్లు ఇచ్చి ఈ రాష్ట్రాన్ని సస్య శ్యామలం చేయాలని ఆలోచన చేసి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసిన కెసిఆర్ ని బద్నాం చేయాలని దురుద్దేశంతో చేస్తున్న ప్రయత్నం అని అన్నారు.. రకరకాల కారణాలతో ఒక ఫేక్ కమీషనర్ కూడా ఏర్పాటు చేసి బిజేపి,కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కై బిఆర్ఎస్ పార్టీని,కెసిఆర్ నీ ఏదో రకంగా ఇబ్బంది పెట్టాలని మీ దురుద్దేశంతో కాళేశ్వరం ప్రాజెక్టును కేంద్రంగా చేసుకొని, తెలంగాణ ప్రజల యొక్క జీవనాధారం కాళేశ్వరం ప్రాజెక్టు, దీన్ని నిర్వీర్యం చేయాలనే ప్రయత్నంలో భాగంగానే,కాంగ్రెస్ ప్రభుత్వం గానీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కంకణం కట్టుకోని, పనిచేస్తున్నారు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలన చేయడానికి చేతకావడం లేదని,కాంగ్రెస్ ప్రభుత్వంఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలపై ప్రజల దృష్టిని మరల్చడం కోసం కాళేశ్వరం ప్రాజెక్టు చూపించి కెసిఆర్ ని బద్నాం చేయడం కోసం చేస్తున్న ప్రయత్నమని, రెండు రోజుల శాసనసభ సమావేశాలు ఏర్పాటు చేసి, కాళేశ్వరం ప్రాజెక్టు పై చర్చ పెడితే ఆ చర్చలో మాజీ మంత్రి హరీష్ రావు అడిగిన ఒక్క ప్రశ్నకు కూడా ముఖ్యమంత్రి,మంత్రుల దగ్గర సమాధానం లేదని అన్నారు.ఈ కాళేశ్వరం ప్రాజెక్టు ఎందుకు నిర్మాణం జరిగింది, ఈ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా ఎన్ని లక్షల ఎకరాలకు,ఎంత మంది రైతులకు ప్రయోజనం జరిగింది అనే విషయాలు సభ లో వివరించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ మరియు కోరుట్ల మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు..

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన జనసేన నాయకులు





మన సాక్షి గొంతుక న్యూస్: మంచిర్యాల జిల్లా, మందమర్రి జనసేన అధినేత ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినం పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా లోని మందమరి మండలంలో గల కోరేగట్టు ఆంజనేయ స్వామి గుడిలో జనసేన నాయకులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు, చెన్నూర్ నియోజకవర్గ నాయకులు ఆవుల సాగర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బెల్లంపల్లి లోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రేడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ రానున్న రోజులలో తెలంగాణలో కూడా జనసేన పార్టీని అధికారంలో తీసుకువచ్చే విధంగా ఆ దేవుడు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు స్థానిక సంస్థల ఎన్నికలలో జనసేన జెండా ప్రతి గ్రామాలలో ఎగర వేస్తామన్నారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మేకల పవన్ కళ్యాణ్, దొడ్డ శేఖర్, ఆవుల శ్రావణ్, చరన్, ప్రసాద్, వినయ్, అజయ్, సాయి, అరుణ్, సురేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు





# సంచార చాపల విక్రయ వాహనం ప్రారంభం

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి అబ్దుల్లాపూర్ మెట్టు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం కింద అనాజ్ పూర్ గ్రామానికి చెందిన పోలోమోని సుగుణ దర్శన్ ముదిరాజ్ మంజూరు అయిన సంచార చేపల విక్రయ వాహనాన్ని మంగళవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో పేదవారికి సంక్షేమ పథకాలు అందిచడమే కాకుండా వారి కుటుంబ సంక్షేమానికి కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ గౌడ్ ,గ్రామ కాంగ్రేస్ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి,నాయకులు ఏళ్ల నరేందర్ రెడ్డి, పాలెం శ్రీనివాస్ గౌడ్ ,మండలి నరసింహ,నార్లకొండ శ్రీశైలం యాదవ్ ,గుజ్జ రాంరెడ్డి ,ఏర్కలి బాలకృష్ణ గౌడ్,పొన్నాల సురేష్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.





# రైతు బంధావుడు ఆరోగ్యశ్రీ ప్రధాత వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధితుర్క యంజాల్:తెలుగువారి గుండెల్లో చిరకాలం కొలువుండే రైతుబాంధవుడు ఆరోగ్యశ్రీ ప్రదాత చెరగని చిరునవ్వుల మరపురాని మహానేత స్వర్గీయ డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి మంగళవారం తన నివాసంలో పవిత్రస్మృతికి ఘన నివాళులు అర్పించిన టిపిసిసి రాష్ట్ర నాయకులు కొత్త కుర్మ శివకుమార్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు. ( మాజీ సర్పంచ్) కౌన్సిలర్ కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, ఎరుకలి రవి పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందిస్తాం



మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిర్యాల జిల్లా, చెన్నూరు ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా జిల్లాలో పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండలం సుందర శాల గ్రామంలో కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వలన నష్టపోయిన పంట పొలాలను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ భారీ వర్షాలు, వరదల కారణంగా పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కారణంగా గత 5 సంవత్సరాల నుండి రైతులు పంట నష్టపోతున్నారని, గత సంవత్సరం కూడా పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించడం జరిగిందని తెలిపారు. చెన్నూరు ప్రాంతంలో ప్రాజెక్టు లేని సమయంలో కూడా రైతులు సాధారణం కంటే 70 శాతం అధికంగా పంట దిగుబడి సాధించారని, ఇలాంటి సందర్భంలో ఈ సంవత్సరం పంట నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేసే విధంగా నష్టపరిహారం అందిస్తామని తెలిపారు. సుమారు 200 ఎకరాల మేర పంట నష్టం జరిగినట్లు రైతులు రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకురాగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో స్పష్టమైన నివేదికలు రూపొందించి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిహారం మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు. దుగ్నేపల్లి గ్రామపంచాయతీలోని పెద్దగూడెం, నారాయణపూర్ గ్రామాలలో పర్యటించి ప్రజలకు అందుతున్న ప్రభుత్వ పథకాలు, సౌకర్యాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను మారుమూల గ్రామాల వరకు అమలు చేస్తుందని తెలిపారు. గ్రామంలో నీటి అవసరాలను తీర్చేందుకు బోర్ వెల్ లు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వర్షపు నీరు నిలువ ఉండకుండా అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలతో పాటు ప్రజా రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.అంతకు ముందు చెన్నూర్ పట్టణంలోని శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో కొలువుదీరిన గణనాథుడికి రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమానికి వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:ప్రజా సంక్షేమం కోసం దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి అన్నారు. మంగళవారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆరుట్ల గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షకార్యదర్శులు రావుల భాషయ్య దాసరమోని రమేష్ ల ఆధ్వర్యంలో వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు బాటలు వేసిన ఆయన పేదల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. తన పాలనాదక్షతతో రాష్ట్రానికి దిశానిర్దేశం చేశారన్నారు అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి పాటు పడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య, మాజీ ఎంపిటిసి కావలి శ్రీనివాస్, మార సురేష్, బుట్టి కృష్ణ, కంబాలపల్లి బుగ్గరాములు తలారీ కృష్ణ ,ఎండి అశ్రఫ్, ఉడుతల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.